05&06/2013 మే & జూన్ - 2013

# మాస్టర్ సి.వి.వి.

బి.ఆర్.టి.ఆర్. యోగ సమాచారము

(యోగ మిత్రులకు మాత్రమే)

గౌరవ సంపాదకులు : శ్రీ పి.ఎస్.ఆర్. శర్మ,
ఎడిటోరియల్ గైడ్ : శ్రీ రాజశేఖరుని కృష్ణమూర్తి
ఎడిటర్ : జానపాటి నారాయణ మూర్తి

**విషయసూచిక**


| | |
|---|---|
| 1. సభ్యులకు విజ్ఞప్తి | 2 |
| 2. ప్రాసెస్ ప్రీ వ్యూ | 3-09 |
| 3. గురువు అనుగ్రహం | 10-13 |
| 4. ఫస్ట్ ఆరిజిన్ | 14-20 |
| 5. భ్రుక్తరహిత తారక రాజయోగము అనగానేమి | 21-25 |
| 6. సింబల్స్ ఎక్స్‌ప్లనేషన్ (వివరణ) | 26-28 |
| 7. మాస్టర్ యం.బి.యస్. గారి లేఖలు-యోగ విషయములు | 29 |
| 8. మిత్ర వాక్యములు | 30-31 |
| 9. యం.టి.ఎ. లెటర్స్ తెలుగులో | 32-37 |
| 10. ఒంగోలు మాస్టరుగారి మహాపరనిర్వాణ - సమావేశము | 38-39 |
| 11.మనయోగము-పారిభాషకపదవివరణ-ఫోర్స్ | 40-43 |
| 12. పరి ప్రశ్న -డిసెంబర్ 2012 కాన్ఫరెన్స్ విశేషములు | 44-47 |
| 13. గ్రంధ పరిచయం | 48-50 |
| 14 సత్య యోగం లో సత్యవతి | 51-59 |
| 15. ప్రత్యేక సాధన దినములు | 60 |


## భ్రుక్త రహిత తారక రాజ యోగ సమాచార ద్వైమాస పత్రిక

12-118, జానపాడు రోడ్డు, పిడుగురాళ్ళ యోగా స్కూలు,
**పిడుగురాళ్ళ - 522 413**, గుంటూరు జిల్లా. ఆం.ప్ర.
ఫోన్: 08649-252367, సెల్: 09849522671



## సభ్యులకు విజ్ఞప్తి

2013వ సం॥నకు సభ్యత్వ రుసుము - రూ.150/-

జీవిత సభ్యత్వ రుసుము - రూ.1500/-

1సం॥ లేక 2 సం॥ లకు సభ్యత్వమును పొందగోరువారు పోస్టల్ యం.ఓ. ద్వారా పంపుచూ వారి చిరునామా తప్పనిసరిగ వ్రాయవలసినది. ఆన్‌లైన్ లో జమ చేయువారు

SBH A/C No:62203042790, J.Narayana Murthy

IFSC code No: SBHY0020815

లో జమచేసి మాకు వారి అడ్రసుతెలియ చేయవలసినది.

ఎడిటర్

జె.నారాయణమూర్తి

అడ్రస్ :
**[illegible]**, [illegible]: 98495 22671,
12[illegible]118, [illegible], [illegible] 522 413,
[illegible]., [illegible].

మీకు నిరంతరాయముగ పత్రిక పంపబడుచున్నది. సభ్యత్వ రుసుము పంపనివారికి కూడా ఇప్పటివరకు పత్రిక పంపబడుచున్నది. సభ్యులు కాదలచినవారు దయచేసి సభ్యత్వ రుసుమును పంపి పత్రిక మనుగడకు సహకరించవలసినది.

సభ్యులందరు వారి పేరు, అడ్రస్ మార్పు, వారి సెల్ నెంబర్లను 9849522671 కు SMS చేయవలసినది. పత్రిక పోస్ట్ చేసిన వెంటనే తెలియపరచుటకు వీలు కలుగును. గమనించవలసినది. [illegible] అడ్రసు ఉన్నవారు వారి [illegible] అడ్రసును తెలిపిన వారికి [illegible] ద్వారా కూడా మన పత్రిక ను పంపగలము.

# ప్రాసెస్ ప్రీ వ్యూ
## మెరిడియన్ ఎడ్జస్ట్‌మెంట్

. . . . గతసంచిక తరువాయి

జీవాత్మ రూప ఆవరణలో రాశి చక్రమును అనగా మెమోరాండమ్ ను తయారు చేసుకొను క్రమములో రాశిచక్ర మందు తన స్థానమును యాస్ట్రల్ లెవెల్ లో స్థిర పరచుకొనును. జీవాత్మ రాశి చక్రములోనికి ఒక రాశి లో ఒక బిందు ప్రమాణమునుండి ప్రవేశించును. అది గోళాకారములో ఒక ఖచ్చితమైన లాంగిట్యూడ్ లాటిట్యూడ్ లను కలిగి ఉండును. యాంగ్యులర్ ఫోర్సుల ప్రమేయముతో అక్కడినుండి రెండవ రాశికి గాని, లేక ఆతరువాతి రాశికి గాని తను ఉన్న లెవెల్ కు క్రింది లెవెల్ లో (స్థూలములో) ప్రవేశించి అక్కడ ఉండును. అది యాస్ట్రల్ లెవెల్ లోని తన స్థానమునుండి ఒక క్వార్టర్ (90 డిగ్రీలు) అవతల గల స్థూల స్థానములోనికి గెంతును. అది స్థూల రాశి చక్రమునకు లగ్నమగును. అందువలన లగ్నమునకు 10వ రాశి 270 డిగ్రీల నుండి 300 డిగ్రీల లోగాని, 11వ రాశి 300 డిగ్రీల నుండి 330 డిగ్రీలలోగాని ఆ జీవాత్మకు మెరిడియన్ అగును. మెరిడియన్ నుండి 180 డిగ్రీల క్రింద గల డిగ్రీ నుండి జీవి శిరస్సుకుగల మార్గమును మెరిడియన్ మార్గము అంటారు.

ఖగోళము ప్రకారము భూమి ఉత్తర దక్షిణ ధృవములను కలుపు ఊహాజనిత రేఖ ధృవ తారా మండల కేంద్రము గుండా పోయి సూక్ష్మ లోకములలోని అత్యున్నత స్థానమైన మెరిడియన్ ను చేరును.

ప్రతి జీవియొక్క ప్రాణ ప్రయాణ మార్గము పరమాత్మ (నూక్లియోల్స్ ఉండు పరబ్రహ్మ స్థానము కాదు) అంతరాత్మ - ప్రవేశాత్మ- జీవాత్మ- ధృవతారాకేంద్రము - సూర్యుని ఉత్తర ధృవము - సూర్యుని దక్షిణ ధృవము - చంద్రుని ఉత్తర ధృవమూ - చంద్రుని దక్షిణధృవమూ



(అక్కడి నుండి మిగిలిన గ్రహములకు వాటినుండి) భూమిఉత్తర ధృవము - మానవుని రాశిచక్రము లోని లగ్నము - మానవుని రాశిచక్ర లగ్నము నుండి 180వ డిగ్రీ అక్కడినుండి భూమి దక్షిణ ధృవము చేరుచు జీవి రూపనిర్మాణమును చేసుకొనును. ఈ క్రమము ప్రతి లెవెల్ లో ఇదే విధముగ నుండును. కానీ ఒక లెవెల్ నుండి ఇంకొక లెవెల్ కు మారునప్పుడు పైన చెప్పిన 90 డిగ్రీల జంప్‌కిల్ ఉండును. ఇది అంతయును విశ్వములోని సూక్ష్మ లెవెల్స్ అయిన మహాపరనిర్వాణ లెవెల్స్ నుండి స్థూలము వరకు జరుగు విధానము. ఈ విధానపు ప్రాణ ప్రవాహము ఇండివిడ్యువల్ యొక్క గుడ్‌డోమ్ లోని కాస్మిక్ రూట్ లో జరుగు విధానము.

మన నూతన యోగములో ప్రాణ శక్తి పైన పేర్కొన్న మార్గమున కాక పిరియాడిసిటీకి ఆవల గల శాశ్వత బ్రహ్మలోకము లోని జీవి యొక్క 'జనిత్' నుండి అనేక దాని అస్థిత్వ స్థితుల ద్వారా క్రమముగ మానవుని 'we' level కు అక్కడి నుండి గ్రహముల మధ్యవర్తిత్వము లేకుండా సరాసరి భూమి మీద గల మానవుని ఆవరణలోని శీర్ష భాగములో గల గుడ్‌డోమ్ లో ఏర్పరచబడిన ప్రత్యేక మార్గము గుండా శిరస్సు కు అక్కడినుండి భూమికి వచ్చును. ఇట్లు సరాసరి గ్రహించు ప్రాణ శక్తి గ్రహముల ద్వారా వచ్చు ప్రాణ శక్తి కన్న ఎన్నో రెట్లు అధికము. ఆ విధముగ వచ్చిన ప్రాణ శక్తిని భూమి ఇతర గ్రహములకు విడుదల చేయును. సాధారణముగా కాస్మిక్ మాంగీరూట్ నుండి సూర్యుని ద్వారా ఇతర గ్రహములకు వాటి నుండి మానవునకు ప్రాణ శక్తి అందును.

భూమి తనచుట్టూ తాను తిరుగచూ సూర్యుని చుట్టూ తిరుగు చలన శక్తిలో తన అడుగు భాగమునకు ఉపరితల భాగమునకు వ్యత్యాసము కలదు. అడుగు భాగమునకు ఉపరితల భాగముకన్న చలన సామర్థ్యము అధికముగ నున్నది. అందు వలన భూమి 23.5 డిగ్రీల ఇంక్లినేషన్ తో తిరుగుచున్నది.

మెరిడియన్ ప్రాసెస్ వలన ప్రతి సాధకుడు డైరెక్ట్ ప్రాణా రిసీవ్ చేసుకొనును. సాధకులు రిసీవ్ చేసుకొన్న ప్రాణ శక్తి (చలన శక్తి) మొదట

భూమి గ్రహించి ఇతర గ్రహములకు డిస్ట్రిబ్యూట్ (పంచును) చేయును. గ్రహములు దానిని మరల మాస్టరుగారు రెగ్యులేట్ చేసిన విధానము ననుసరించి సాధకులకు రిటార్ట్ చేయును. ఆ విధముగ గ్రహముల నుండి రిటార్ట్ అయిన ప్రాణ సాధకునికి ఆధ్యాత్మిక ఉన్నతిని కలించును.

**"Warz receive verb limits conscience improved."**
**(Ego Sharban 5th Sub name under II main name)**

పై నామములో చెప్పబడిన verb limits అనగా క్రియారూపము యొక్క రూపపు హద్దులు. అనగా స్థూలము నుండి మహాపర నిర్వాణ వరకు గల రూప స్థితుల హద్దులు.

warz అనగా పరమాత్మ స్థితి నుండి వచ్చు ప్రాణ ధార లోని అంశలు తమ చుట్టూ తాము తిరుగు సామర్థ్య ప్రమాణ కొలమానము. conscience అనగా ఒక లెవెల్ లోని క్రియారూపము నకు గల అంతర్ జ్ఞానము. అనగా తన లోపలి విషయములను గ్రహించి అవగాహన చేసుకొనగల సామర్థ్యము.

పైనామము ద్వారా మనకు తెలియుచున్నది ఏమనగా మనకు గల మన లోపలి రూప స్థితులు వాటి హద్దులవరకు పరమాత్మిక్ లెవెల్ నుండి ప్రాణ ధారను గ్రహించినందువలన మనసిస్టమ్ లోని మన అంతర్ విషయములను గ్రహించి అవగాహన చేసుకొను సామర్థ్యము పెంపొందును అని తెలియుచున్నది. అంతర్యాగ యోగ అనుభవములను సాధకుడు గ్రహించవలయునన్న ''వార్జ్'' యూనిట్ నుండి ప్రాణధారను గ్రహించవలయును. మనకు యోగ అనుభవములు వచ్చుచున్నవి అనిన మనము మన పరాత్మిక్ లెవెల్ నుండి స్వంత ప్రాణ ధారను గ్రహించుచున్నాము అని అర్థము. పరమాత్మిక్ లెవెల్ నుండి మనము గ్రహించుచున్నాము అనిన అది చాల తక్కువ స్థితియే అయినను మనకు అంతర్ జ్ఞానము పెంపొందును అని పైనామము వలన తెలియుచున్నది.



అంతర్ జ్ఞాన అవగాహన స్థాయి పెరిగినకొలది మాస్టరుగారి నామముల వర్కింగ్ విధానము క్రమాభివృద్ధిజరుగును. సాధకుని స్పిరిచ్యువల్ పురోగతి ఎవరికి వారికే అర్థమగును.

మనకు గల మెరిడియన్ నామములను గమనించిన పరబ్రహ్మములోని ఇండివిడ్యువల్ యొక్క మూలము ఏవిధముగ ఏ ఏ మార్పులను చెందుచూ ఏ ఏ స్థాయిలలో అంశలు మెరిడియనులుగా ఉన్నవో అర్థమగును.

మెరిడియన్ నామము వలన మన హయ్యస్ట్ మూలము నుండి ప్రాణ ధార మన అధోముఖ లెవెల్స్‌కు వచ్చి మన స్పిరుచువల్ డెవెలప్‌మెంట్ కు ఉపకరించును అని అర్థమగుచున్నది.

Meridian Name:
Master C.V.V.
Meridian Regulation Adjustment
Meridian Adjustment in Master's Regulation
Master's Meridian Adjustment
Direct prana receiving through Meridian practice
" highest fundamental works form of sent
Direct instrument develop the sent"

మెరిడియన్ రెగ్యులేషన్ నామములు మధ్యాహ్నము 12-00 గం॥ లకు, అర్ధరాత్రి 12-00 గం॥ లకు 20 ని॥ ప్రాసెస్ చేయవలయును. ఈ మెరిడియన్ రెగ్యులేషన్ నామము మొక్క వివరణ తెలుసుకొను ప్రయత్నము చేయుదము.

**Highest : the root cause of the eternal individual origin – Reference point and its aura in Brahma puri.** పైన చెప్పబడిన జనిత్ అనబడే **nucleoles=nucleo less space** గా గలదే హయ్యెస్ట్. ఇది పరబ్రహ్మము ప్రమేయముతో తన క్రింది లెవెల్స్‌ను స్పందింపచేయును.

**Works form : Individual system working in the cosmos for its )development.** పరిణామ క్రమమును పొందుచున్న మానవ

మండలము  (మహాపరనిర్వాణ నుండి యాస్ట్రల్ వరకు గల మానవ అంతర్‌నిర్మాణ క్రమము) నందు గల క్రియారూపము, అనగా క్రియను చేయగల రూపము. టెండర్ ఫారమ్.

**Instrument:** హయ్యస్ట్ యొక్క అంశ అయిన జీవాత్మ పంచ భూతములతో అనుసంధీకరణ కాబడిన పంచీకృత దేహము.

**Fundamental :** ప్రధానమైనటువంటిది

ఈ విశ్వ పరిణామ క్రమములో పరిణామమును పొందుచున్న వానిలో అత్యంత ఉన్నత దశకు చేరిన స్థితి మానవ దేహము. ఈ మానవ దేహమునకు ఆధారము అయినది, స్థూలమును నడిపించునది దానికి ప్రాణమును అందించునది దాని యాస్ట్రల్ రూపము. ఆ యాస్ట్రల్ రూపము బీజ ప్రాయముగ దాని అంతర్ సూక్ష్మ స్థితులయిన మహాపర నిర్వాణ వరకు గల మానవ మండలము. ఈ మానవ మండలము కాస్మిక్ మండలములో క్రమాభి వృద్ధి చెందుచున్నది.

ఆ మానవమండలము పరతంత్రాధారమై గ్రహ, నక్షత్ర, రాశీమండల అధీనములో పరిణామక్రమాబివృద్ధి పొందుచున్నది. కానీ ఆ మహాపరనిర్వాణ దేహములో స్వతంత్ర ప్రత్యేక వ్యక్తిత్వ అణుప్రాయతనము కలదు. దానికి మూలము అయిన హయ్యెస్ట్ మహెూత్కృష్టమైన బ్రహ్మపురి (గ్రేటెస్ట్) యందు కలదు. అది తన అస్థిత్వ స్థితులలోఉత్కృష్ట (హయ్యస్ట్) మయినది.

గ్రేటెస్ట్ - మహెూత్కృష్టము పరబ్రహ్మము

హయ్యస్ట్ - ఉత్కృష్టము ఇండివిడ్యువల్ (nucleoles) ఈ హయ్యస్ట్ గ్రేటెస్ట్ బ్రహ్మపురి యందు ఒక స్థిర చిర అస్థిత్వమును పొందవలసి ఉన్నది. ఈ హయ్యస్ట్ పరిణామక్రమములోని తన స్థూల అంశ ద్వారా బ్రహ్మపురియందు శాశ్వత రూపమును పొందవలసి ఉన్నది.

ఏదయితే తన అంశ అయిన క్రియారూపమును (astral form) ను పరిణామ క్రమ వికాశము కొరకు విశ్వ పరిణామ ఆవరణ (mongee route) లోనికి పంపిఉన్నదో అది క్రియారూపము ద్వారా,



క్రియారూపమునకు ఉపకరణము (instrument) అయిన స్థూలమునకు కావలసిన ఆజ్ఞలను ఇచ్చి తన హయ్యస్ట్ యొక్క, పురోగతిని పొందు ప్రయత్నము జరుపుకొనుచున్నది.

ఈ 'హయ్యస్ట్' కు 'పర్ఫ్యు ఫారమ్' అయిన 'యాస్ట్రల్' కు మధ్యన 'మెరిడియన్' గా "We" అనే nucleoles యొక్క అంశ (pure level) ఉన్నది. "we" అనే ఇంకొక అంశ రాశి మండలములో ఇండివిడ్యువల్ గ్లోబ్ యొక్క ఉత్తర ధృవముగ ఉన్నది. యాస్ట్రల్ లెవెల్ లోని nucleoles యొక్క అంశ పరతంత్ర అధీనములో రెండు "we" లుగ ఉన్నవి. ఆ రెండు "we" లకు మెరిడియన్ రాశిమండలమునకు ఆవల ఆవరణ లోని "We" అనే అంశయే.

రాశి మండలములోని "we" అనే అంశయే "wet we me" అనే ప్రాసెస్ ద్వారా "me" ని జన్మ పరంపరలో క్రమ వికాశ పరిణామమును పొందునట్లు చేసి తనలోని మలినములను "we" ద్వారా అనగా ఆ "me" కి instrument (పరికరము) అయిన స్థూలము ద్వారా బయటకు నెట్టివేయుచున్నది. ఆవిధయుగ "we" అనే అంశ పూర్తిగ ప్రక్షాళన అయిన తరువాత 'let we go' అనే ప్రాసెస్ ద్వారా ఈ "we" అనే లెవెల్ లోని అంశ తన యొక్క మూలము అయిన ప్యూర్ లెవెల్స్ లోని "We" అనే అంశలో మిళితమగుటకు వెళ్ళును.

యాస్ట్రల్ లెవెల్ లోని అంశ బాహ్యమునుండి అనగా గ్రహ, నక్షత్ర, రాశి మండలముల నుండి ప్రాణ శక్తిని స్థూలమునకు అందించును. కానీ ఈ న్యూ డైరెక్ట్ లైన్ వర్కింగ్ వలన రాశీమండలమునకు ఆవల నున్న అత్యున్నత "We" స్థానము ద్వారా దాని మూలము నుండి సరాసరి ప్రాణమును గ్రహించి తన యొక్క " me "అంశలకు తద్వారా " me " లోని శాఖోప శాఖలకు అందించుచూ క్రమముగ ప్రాణ ధార స్థూలమునకు చేరును. ఆ విధముగ అందిన ప్రాణము తన అన్ని లెవెల్స్ లోని మలినములను బయటకు నెట్టుచూ ప్రక్షాళన చేసుకొను అవకాశము ఈ మెరిడియన్ నామము ద్వారా కలుగును. ఇక్కడ ప్రాణ ధార అని

అనబడుచున్నది "we" యొక్క స్వభావ చలనము చలన సామర్ధ్యము మాత్రమే. ఈ చలన సామర్ధ్యము ఇండివిడ్యువల్ మెక్క మూలము అయిన హయ్యస్ట్ నుండి అంచెలంచెలుగ ఒక స్థాయి తరువాత ఇంకొక స్థాయికి తనను తను తగ్గించుకొనుచూ దిగి వచ్చును. ఇంకొక విధముగ చెప్పిన హయ్యస్ట్ తన స్థాయి నుండి కొంత రూపాంతరము చెంది, ఆ రూపాంతరము చెందిన స్థితిని తన కేంద్రము గుండా క్రింది స్థాయికి పంపును. ఈ విధముగ రూపాంతరము చెందు స్థితులు ఒకదాని తరువాత ఒకటిగా ప్రతి స్థాయీ కేంద్రమునుండి వర్టికల్ గా వరుసగా క్రిందికి వచ్చును. క్రింది స్థాయి కి పై స్థాయి కేంద్రము శీర్ష భాగము(మెరిడియన్) అగును. ఈ విధమైన మెరిడియన్ స్థాయిలు విశ్వావరణ అంతరముగను, అనగా అన్‌మానిఫెస్టెడ్ లెవెల్స్ లో అంశలు పొందు అనేక మార్పులు ఈ నామముల ద్వారా మనకు అర్ధమగును. అదే విధముగ విశ్వావరణలోను అంశలు ఏవిధమయిన మార్పులు చెందినవో ఈ మెరిడియన్ నామముల ద్వారా తెలియుగలదు. వీటిలో కొన్నింటిని మాస్టరుగారు మెరిడియన్ స్థాయిలుగ గుర్తించి వాటిని మెరిడియన్ ఎడ్జస్ట్‌మెంట్స్ లో తెలియచేసిరి. ఆయా స్థానముల వివరములను తెలుసుకుంటూ ఆయానామములను ప్రాక్టీస్ చేయుచూ ఆ మెరిడియన్ స్థాయిలకు సాధకుని అంతర్ జ్ఞానమును ఎదుగునట్లు చేయవలయును.

వాటినుండి కొన్ని నామములను మనము ఇప్పుడు స్థూలముగ పరిశీలించుదము.

మిగతా ..... రాబోవు సంచికలో



# గురువు అనుగ్రహం

గురువు అనుగ్రహం అనేది సూర్యుని వెలుగు వంటిది. సూర్యుని వెలుగు ప్రపంచములోని చీకటిని తొలగించి అంతటా వ్యాపించినట్లుగ శిష్యుని అంతరాకాశమున ప్రవేశించి ప్రకాశించును. ప్రపంచములో జీవులందరు తమ తమ అవసరములనుబట్టి వెలుగును కావలసినంత కావలసిన విధంగా ఉపయోగించుకున్నట్లుగ గురువు యొక్క అనుగ్రహము శిష్యుని అంతరాకాశములో ప్రవేశించి అంతరాకాశములోని శిష్యునికి అక్కరలేని, పనికిరాని అనేక విషయ వృత్తులను నిరోధించి అవసరమైన వాటిని అనుగ్రహించునట్లు చేయుట గురువు బాధ్యత. ఈ విషయములో గురువు ప్రతి శిష్యునికి తగిన సమయములో తగిన విధముగ తన అనుగ్రహమును అందించును. ఇందులో బేధభావము ఉండుటకు అవకాశము ఉండదు. ముఖ్యముగ మనయోగములో గురువు గాని శిష్యుడు గాని ఇద్దరూ కూడా మాస్టరుగారి ద్వారానే వారివారికి కావలసినవి ఏర్పాటు చేయుట జరుగును. పరమ గురువు అయిన మాస్టరుగారు శిష్యుని గురువుద్వారా శిష్యునికి అవసరమైన మౌల్డింగులు ఏర్పాటు చేయును. శిష్యునికి గురువు ఒక ఆధార పడదగ్గ పనిముట్టుగ ఉపయోగపడును. శిష్యులు గురువును అనుసరించుట ద్వారా మాత్రమే శిష్యుని ఆధ్యాత్మిక పురోగతి ఉంటుంది. గురువుగారి సూచన (ఆజ్ఞలు) లను అనుసరించిన విద్యార్థి కచ్చితముగ డెవలప్ అగును. గురువులు తమ శిష్యులందరిమీద సమానమైన ప్రేమనే చూపిస్తారు. శిష్యులు తమ విధేయత విజ్ఞానములతో దానిని గ్రహించి వృద్ధి పొందుతూ వుండాలి.

వేద పండితులు సనాతన భారత దేశంలో ఎందరో ఉన్నారు. వారు ఆదర్శంగా జీవిస్తూ శిష్యులను తమంతటివారినిగా తీర్చిదిద్దుతూ ఉండేవారు. ఆ ఋషుల శిక్షణా పద్ధతులు ఒక్కొక్కరివి ఒక్కొక్కవిధంగా ఉండి శిష్యుల ఆత్మ శక్తిని పెంపొందించేవిగ ఉండేవి.

ధౌమ్యుడనే ఋషి పుంగవుడు తన ఆశ్రమములో తన శిష్యులకు విద్యను అందించేవాడు. ఆయన సకల విద్యాపారంగతుడు. మహాజ్ఞాని.

ఆయన దగ్గర గురుకులంలో విద్యనభ్యసించటానికి ఎక్కడినుండో విధ్యార్థులు వచ్చి ఉండేవారు. ఆయన వారిని ఎన్నో విధాలుగా పరీక్షించి, శిష్యులుగ చేర్చుకునేవారు. ఆయన క్రమశిక్షణను, నియమ నిష్టలకు తట్టుకోలేక చాల మంది శిష్యులు ఆశ్రమం వదలి పోయేవారు. ఆయన శిక్షణ విధానం చూచి తోటి ఋషులందరూ కూడా పరిహాసంగా మాట్లాడుకునేవారు. ఆయన చండశాసనుడు అయిన గురువని, ఆయన దగ్గర తట్టుకొని, నిలబడగల శిష్యుని మహానుభావుడుగా పరిగణింప తగినవాడని అనటంలో ఎలాంటి సందేహములేదు. ధౌమ్య మహర్షి వద్ద శిక్షణ పొందినవారిలో ఆరణి, ఉపమన్యుడు, బైదుడు అనే వారు ముఖ్యులు. వీరిలో ఉపమన్యుడు పొందిన శిక్షణ విలక్షణమైనది.

ఉపమన్యుడు తమ గురువును భక్తి శ్రద్ధలతో సేవించేవాడు. గురువు చెప్పినట్లు చేయటమే కానీ, ఎదురు ప్రశ్న వేసేవాడు కాడు. గురువుగారి శక్తి సామర్ధ్యాలు, ప్రేమ అనురాగాలు, బాగా అర్థం చేసుకున్నాడు. ఆయనయందు వినయము, అపార భక్తిభావము ఉండేవి. ఒక రోజు ధౌమ్య మహర్షి ఉపమన్యుని పిలచి ఆశ్రమంలో నీవు ఏమి భుజిస్తున్నావు? అని అడిగాడు. భిక్షాన్నం గురుదేవా! అని వినయంగా సమాధానం చెప్పాడు ఉపమన్యుడు. భిక్షాన్నం అయితే మాత్రం గురువుకు సమర్పించకుండా తినడమైనా? అని గుడ్లు ఎర్రగా చేసి చూచాడు గురువు.

పొరపాటైతే మన్నించండి అని ప్రార్థించి మరుసటి రోజు భిక్షాన్నమంతా గురువుగారి ముందుంచాడు శిష్యుడు. ఆ ఉన్నదంతా గురువుగారికి సరిపోయింది. తలవంచుకొని వెళ్ళిపోయాడు ఉపమన్యుడు. కొన్నిరోజులు ఇలా గడిచిపోయింది.

ఒకనాడు గురువుగారు నువ్వేమి భుజిస్తున్నావు? అని అడిగాడు.

మొదటి సారి తెచ్చిన భిక్షను తమకు సమర్పించి రెండవ సారి తెచ్చిన భిక్షను నేను తింటున్నాను గురువర్యా అన్నాడు ఉపమన్యుడు.

అది మంచి పద్ధతి కాదని మందలించి, ఆరోజునుంచి గోవులను మేపుకొని వచ్చే పనిని అతనికి అప్పగిస్తాడు గురువుగారు. ఉపమన్యుడు ఉదయాన్నే గోవులను మేపుకొని రావటానికి అడవికి వెళ్ళి సాయంత్రం తిరిగి వచ్చేవాడు.

ఒకనాడు గురువుగారు ఉపమన్యుని పిలిచి ఈరోజు ఏమి భుజించావు? అని అడిగారు. ఉపమన్యుడు వినయంగా, గో క్షీరం (ఆవు పాలు) గురువర్యా! అని



చెప్పాడు. ఆ గోవులు మనవి కావు, గ్రామస్తులవి గ్రామస్తులవి కనుక వాటి పాలు త్రాగటం సరైన పద్ధతి కాదు అన్నాడు ధౌమ్యుడు. సరే అన్నాడు శిష్యుడు. దినాలు గడిచిపోతున్నాయి. మళ్ళీ అదే ప్రశ్న. దూడలు పాలు త్రాగేటప్పుడు కారే నురుగుతో కడుపు నింపుకొనుచున్నాను అన్నాడు ఉపమన్యుడు. అది కూడా సరికాదన్నాడు ధౌమ్యుడు. ఎలా బ్రతకాలి ఆహారం లేకుండా అని శిష్యుడు అడగలేదు. ఎలా జీవించాలో గురువుగారు చెప్పలేదు.

మరునాడు ధౌమ్యుని ఆశ్రమానికి శిష్యుడు తిరిగి రాలేదు. గురువు శిష్యుని వెదుకుచూ అడవుల వెంట తిరుగుచున్నాడు. నాయనా ఉపమన్యా అంటూ. గురువర్యా ఇక్కడ, ఇక్కడ అంటూ వినిపించింది ఉపమన్యుని గొంతు. వెదకి చూస్తే ఒక పాడుబడ్డ నూతిలో పడి ఉన్నాడు ఉపమన్యుడు. అయ్యో ఇది ఎలా జరిగింది అని విచారించాడు గురువుగారు. ఆకలికి ఓర్చుకోలేక ఆకులు తింటూ ఉంటే జిల్లేడు పాలు కంట్లో పడి చూపు పోయింది గురువర్యా, తడుముకుంటూ వస్తుంటే నూతిలోపడి పోయాను అని చెప్పాడు ఉపమన్యుడు.

బాధపడకు బాబు అశ్వనీ దేవతలను గురించి ప్రార్థించు, నీకు వారి వలన చూపు రావటమే కాకుండా అమృతం సిద్ధిస్తుంది అన్నాడు ధౌమ్యుడు. శిష్యుడు గురువును మనస్సులో ధ్యానించి అశ్వనీ దేవతలను స్తుతించటం మొదలు పెట్టాడు. భక్తితో సాగిన స్తోత్రం విని అశ్వనీ దేవతలు ప్రత్యక్షమయ్యారు. అమృతంతో సమానమైన ఒక పదార్థాన్ని అతనికి ఇచ్చి భుజించమన్నారు. అతడు దానిని కూడా గురువుకు సమర్పించాడు. గురువు ప్రీతితో దానిని ఉపమన్యునకే ఇచ్చి తినమన్నాడు. ఉపమన్యుడు ఆ ప్రసాదాన్ని తినిన వెంటనే కంటి చూపు వచ్చింది. ఆ చూపు బయటి ప్రపంచాన్ని చూడటానికే కాకుండా అంతర్ లోకాలను కూడా చూడగలిగాడు. మహత్తరమైన దివ్య దృష్టిని పొందగలిగాడు శిష్యుడు ఉపమన్యుడు. గురువులు తమ శిష్యులను తమంత వారినిగా తీర్చి దిద్దవలయుననే ఉద్దేశ్యంతోనే శిష్యులకు పరీక్షలు పెడతారు. వాటిని ఓరిమితో నెగ్గుట శిష్యుని శిష్యరికపు లక్షణము. నిక్కచ్చయిన శిష్యుడే ప్రపంచమున మరికొందరికి మార్గదర్శకుడు కాగలడు.

మన యోగములో చేరిన ప్రతి వానిని తనంత వారినిగా చేయుట అనే విధానము నిజమే అయినను ప్రతి గురుశిష్యుల మధ్య ఉపమన్యునికి పెట్టిన కఠిన పద్ధతిలో పరీక్షలు జరుగక పోయినను అసలు పరీక్షలు మాత్రము జరుగును. ఆ

పరీక్షలు మహా సున్నితముగ, మామూలు దృష్టికి అంతు పట్టని విధముగ ఉండును. అవి అతి సూక్ష్మగ్రాహికి మాత్రమే అర్థమగును. కానీ ఈ పరీక్షలు ఆధ్యాత్మిక ఉన్నతిని అందించుటకు మాత్రమే జరుగును. ప్రతి సాధకుడు తన గురువుతో అతి సన్నిహిత సాంగత్యమును కొనసాగించినచే ఇలాంటి వాటికి అవకాశము కలుగును.

ఒక చిన్న సన్నివేశమును ఇక్కడ ముచ్చటించెదను. ఒకసారి నేను ప్రాపంచిక పరిస్థితులలో సంకట స్థితి లో ఉన్నాను. నా పరిస్థితులు మా గురువుగారికి విపులముగ తెలుసు. ఆ రోజులలో ఒక రోజు నేను వారి దగ్గరకు వెళ్ళి సాధన సరిగా సాగుట లేదు. అని చెప్పినాను. అప్పట్లో వారు ప్రాపంచిక దృష్టి తక్కువగను, ఆధ్యాత్మికముగ అంతర్‌దృష్టిలోనే ఎక్కువ కాలము గడుపు రోజులవి. మామూలు మాటలలో ప్రాపంచిక విధముగ చెప్పవలయునన్న వారు చిత్త భ్రాంతిలో నున్నట్లు. వారు స్నానము చేయుటకు బాత్‌రూమ్ లో నీరు పెట్టి అన్నీ అమర్చి వారు స్నానము చేయు వరకు బయట వేచి ఉన్నాను. ఆ వేచి ఉన్న సమయములో బాత్‌రూమ్ నుండి వచ్చు కాలువను చూచుచూ ఉన్నాను. కుంకుడుకాయ నురుగు కాలువ నుండి ప్రవహించుచున్నది. ఎక్కడినుండో ఒక గడ్డి పోచ వచ్చి కాలువలో పడినది. నురుగ ఆగిపోయినది. ఆతరువాత వచ్చునురుగ కూడా దానివెనుక ఆగిపోయినది. ఆ తరువాత గురువుగారి స్నానము అయిపోయే ముందు బక్కెటు ఎత్తి నీరు పోసుకున్నందువలన కాలువలో నీరు వేగముగ ప్రవహించినది. అప్పుడు గడ్డిపోచ, దానినానుకొని ఆగి ఉన్న నురుగువంటి మురికి మొత్తము కొట్టుకొని పోయినవి. అది గమనించుట జరిగినది. ఆ తరువాత వారు బాత్‌రూమ్ నుండి బయటకు వచ్చుచూ ఏం గమనించావు, ఏం చెయ్యాలో అర్థమయిందా అని అడిగారు. అర్థమయింది, అని చెప్పాను. గడ్డి పోచల వంటి ప్రాపంచిక విషయములు అడ్డుతగిలి నప్పుడు వాటిని అనుసరించుచూ ఆధ్యాత్మిక సాధనకు బ్రేక్ కొట్టుట మన బలహీనతయే అవుతుంది. అట్టిసమయములలో ఆధ్యాత్మిక సాధనను ఇంకా ఎక్కువ శ్రద్ధతో చేసిన అడ్డుతగిలిన అవాంతరములు వాటంతట అవే తొలగిపోతవి అని అనుభవ పూర్వకముగ గ్రహించుట జరిగినది. ఈ విధమయిన గురుశిష్య సంబంధ సూక్ష్మ బోధన, గుర్వనుగ్రహం, స్వయం కృషి ద్వారా రక్షణ మహాద్భుతం. గురు శిష్య సంబంధాన్ని అతి సన్నిహితత్వముతో శ్రద్ధతో వినయంతో నిర్వహించిన ఆధ్యాత్మిక ఉన్నతిని పొందవచ్చును.



# FIRST ORIGIN

## under Master's view

. . . . గతసంచిక తరువాయి

Master "We" JSNM Namaskaram,
Master JKM Namaskaram,
Master CVV Namaskaram,
Master's Adjustment,
Master's Blessings
"Please Master make "me" fit to realize the revealed"

ప్రభో, స్వామీ నా అంతరంగములోని నా "మి" లెవెలుకు మీరు విడుదలచేసిన బహిరంగ పరచిన నిగూడ ఆధ్యాత్మిక విషయములను గ్రహించి, అర్థముచేసుకొని ప్రకటించగల స్థాయికి నన్ను ఉద్ధరించి నేను తలపెట్టిన ఈ కార్యక్రమమును సఫలీకృతము చేయవలసినది.

"Please Master let my memory maintain wheels"

ప్రభో, స్వామీ నా అంతరాత్మ ఎల్లప్పుడూ జ్ఞానవంతముగా ఉండునట్లుగా నా గురువు నన్ను దీవించవలసినది. నా మనస్సు నా వాక్కు నందు స్థిరముగ ఉండునట్లుగ, నా " we " లెవెల్ నా స్థూల ప్రజ్ఞ వరకు నన్ను క్రమ బద్ధీకరించుగాక! నేను నాకు సాధ్యమైనంతవరకు తమరు గ్రంధస్థపరచిన విషయములను విచారణచేసి దురభిమానము లేకుండా సత్యమును పలుకునట్లుగ నన్ను ఆశీర్వదించవలసినది.

నా ఈ తమ యోగ విజ్ఞాన వివరణను విపులీకరించు ప్రయత్నమును తమరు నాకు నియోగించిన ధర్మముగా ఊహించుకొనుచున్నాను. నా ఈ ప్రయత్నమునకు నన్ను తగినవానినిగా చేయుటకు అవసరమైన నిర్మాణ సూత్రములను నాయందు ప్రతిష్ఠింపవలసినదిగా ప్రార్థించుచున్నాను.

ఇట్లు తమ విధేయుడు
జానపాటి నారాయణ మూర్తి.

"పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణ ముదచ్యతే
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణ మేవావశిష్యతే"

(ఈశావాస్యోపనిషత్తు)

ఆ పరమాత్మ పూర్ణము. సృష్టి జగత్తు పూర్ణము. ఈ పూర్ణ జగత్తు ఆ పూర్ణ పరమాత్మ నుండి ఏర్పడినది. ఈ పూర్ణ పరమాత్మ నుండి పూర్ణజగత్తును తీసినను ఆ పరమాత్మ పూర్ణముగనే నుండును.

అది పూర్ణము. ఇది పూర్ణము. పూర్ణము నుండి పూర్ణము వెడలును. పూర్ణము నుండి పూర్ణము బయటకు వచ్చినను మిగిలేది కూడా పూర్ణమే.

ఈ జ్యోతి స్వరూప పరమేశ్వరుడు పూర్ణము. ఈ జ్యోతిమూల జగత్తు ఆ పూర్ణ జ్యోతినుండి వెలువడినను అది పూర్నమే ఇది పూర్ణమే. జ్యోతి నుండి జ్యోతిని వెలిగించిన ఆ జ్యోతి ఈ జ్యోతి రెండూ పూర్ణముగనే ఉండును.

(□□□ □□□□□□ □□ □□□ □□□□. □□□ □□□□□□ □□ □□□ □□□□ □□□ □□□□□□ □□ □□□□ □□ □□□ □□□□□□. □□□□□□□ □□□□□□ □□□□ □□□ □□□□□□ □□□□ □□□□□□□□ □□ □□□□□□)

జీరో నుండి జీరో తీసినను కలిపినను వచ్చునది జీరోనే.

0 + □□ - 0 = 0

"సున్న" ను దేనితో గుణించినను. భాగించినను "సున్న"యే వచ్చును.

1/10, 1/100, ..... 1/10000...0 అయినను 0 కు సమానము కాదు.

0 కు ఎంత సూక్ష్మ అంకెను కలిపినను ఆ అంకె మాత్రమే వచ్చును. అందువలన సున్న ను ఎటునుంచి అయినను చేరుటకు వీలు లేదు. అందువలన సున్న అనేది ఒక మిస్టరీ మాత్రమే. దానిని పొందలేము. దానిని చేరలేము.

పైన చెప్పిన రెండు విషయములు ఒకే దాని గురించి చెప్పినను సూక్ష్మముగ చూచిన అవి రెండూ సమానము కాదు.

పాదరసము కొంత తీసుకొని దానిని విచ్ఛిన్నము చేసిన ప్రతి విచ్ఛిన్న భాగము ఒక గుండ్రని ఆకారమే అగును. అందులో కొన్ని విచ్ఛిన్నములను కలిపినను అది గోళాకారమునే తీసుకొనును.



పైన చెప్పిన మూడు విషయములలో కొంత సమత్వము ఉన్నను మూడూ ఒకే అర్థమును ఇవ్వజాలవు. మనకు గల కించిత్ జ్ఞానముతో దేనినయితే తెలుసుకొన లేమో అదియే పరబ్రహ్మము అని వేదములు చెప్పుచున్నవి. రెండు పూర్ణములు, రెండు అనంతములు ఉన్నట్లుగ ఊహించలేము అట్లు ఊహించలేని స్థితి కలిగినదియే పరబ్రహ్మమని వేదములు చెప్పుచున్నవి. ఉన్నది మొత్తము పరబ్రహ్మము, మొత్తము పూరింపబడినది. మరి జగత్తు ఎక్కడ? జగత్తు కూడా పూర్ణమైన ఈ రెండూ ఎట్లా ఒకచోట ఇమిడినవి. ఉన్నది మొత్తము పరబ్రహ్మమయిన జగత్తు ఎట్లా వచ్చినది? ఉన్నది మొత్తము జగత్తయిన, జగత్తులోని తారతమ్యములకు కారణమేమి?

ఇక్కడ మనము గమనించవలసిన విషయము ఒకటి ఉన్నది. పూర్ణము వేరు, సున్న వేరు. సున్నలో మధ్యభాగమున కొంత ఖాళీ స్థలము కలదు. ఈ ఖాళీ పూరించబడితేనే పూర్ణమవుతుంది. ఆవిధముగ పూరించ బడినదానికి హద్దులు ఏర్పడినవి. కానీ పరబ్రహ్మము అనంతము, హద్దులు లేనిది. ఇంకనూ విభజింపలేని దానిని అనగా నాశములేనిదానిని హద్దులలో ఉంచగలిగిన అదియును పరబ్రహ్మములాగా శాశ్వతమే అగును. పరబ్రహ్మమునకు గల సర్వజ్ఞత్వము కూడా దానికి వచ్చునట్లు చేయవలయును. అప్పుడు అది, ఆ హద్దులలో ఉన్నది పరబ్రహ్మము వలె సర్వ లక్షణ శోభితమగును. నాశనము లేనిది ఏమిటి? నాశనములేనిది పరబ్రహ్మమే అని వేదములు చెప్పుచున్నవి. పరబ్రహ్మమును ప్యూర్ స్పెసిఫిక్ అనిన దీనిని స్పెసిఫిక్ ప్యూర్ అనవచ్చును. అది ప్రత్యేకమైన, విశిష్టమైన, నిర్మలమైన అనంతమైన ఆది స్థితి. అది తనలాంటి వాటిని తనలో తయారు చేయాలి అని యోచించినది. ఈవిధమయిన స్పెసిఫిక్ ప్యూర్‌లను తయారు చేయుటకు ప్యూర్ స్పెసిఫిక్ (పరబ్రహ్మము) పూనుకొనినది.

ఇది ఎట్లాసాధ్యము? అది ఏవిధముగ సాధ్యమగునో, అది ఏవిధముగ సాగినదో మన యోగము వివరించుచున్నది. మాస్టరుగారు మీడియములకు బోర్డు మీద వ్రాయుచూ వివరించిరి. వాటిని ఆరోజులలో కొందరు మీడియములు మాస్టరుగారు వివరించిన తారీఖులతో సహా వ్రాసుకొనుట జరిగినది. వాటిని

వివరించుటకు ప్రయత్నము చేద్దాం.

ఇక్కడ మనము గమనించవలసిన విషయము ఒకటి ఉన్నది. వేదములు అపౌరుషేయములు. అవి ఎవరూ వ్రాసినవి కానీ చెప్పినవి కానీ కావు. వేదములు పరబ్రహ్మమునుండి వెలువడినవని, వేదమే పరబ్రహ్మమని, పరబ్రహ్మమే వేదమని, ఆ వేదములు పరబ్రహ్మము గురించి చెప్పెనని వేదవిదులు చెప్పుచున్నారు. మనకు యం.టి.ఎ. గారు ఆకాశిక్ రికార్డ్స్ కలవనియును, వాటిని సవరించి నాయజమాని నాకు అందించినారు. విశ్వకల్యాణముకొరకు నేను వాటిని మీ ఫ్రండ్స్ సొసైటీకి అందించుచున్నాను అని చెప్పుట జరిగినది. ఆకాశము (ఎబ్సల్యూట్ స్పేస్) అనాది. ఆకాశము అనేది పరబ్రహ్మము తో పాటు అనాది నుండి ఉన్నవి. అందు ఇప్పుడు మనకు అందుబాటులోనికి వచ్చిన ఇంటర్‌నెట్ మాదిరిగా ఈ సృష్టికి అవసరమైన పరబ్రహ్మము యొక్క భావము ఆకాశిక్ రికార్డ్స్ గా ఉన్నవి. వాటిని యం.టి.ఎ. (ఈ సృష్టిని నడుపు వాడు అయిన మనువు, ఈ మన్వంతరాధిపతి) ద్వారా మనయోగములో చెప్పబడిన విషయములను పరబ్రహ్మము మనకు అందించెను. వీటిని యం.టి.ఎ గారు ఎడిటోరియల్ రికార్డ్స్ (వేదముల సవరణలు) అనిరి. అందువలన వీటిని మనము వేదములకు ఇచ్చు ప్రాధాన్యము కంటే ఎక్కువ ప్రాధాన్యముతో, గౌరవముతో అధ్యయనము చేయవలసి ఉన్నది. వాటిని మనము మనకు చేతనయినంతవరకు అర్థము చేసుకొనుటకు ప్రయత్నము చేద్దాము.

**12/89/1 :** మన సొసైటీకి ఇక మీద త్రోవచూపు సమాచారములను మీరు అనుసరించుటకు ఆత్మ సంబంధ, అతి సూక్ష్మ, స్పష్టతగల, శక్తివంతమైన, చేతనత్వపు ముఖ్యాంశములను, పరులకు తెలియని, అర్థముకాని, తక్కువ విలువ గల వాటిని సహితము ఎన్నుకొని దీర్ఘ చింతన చేసి, అర్థము చేసుకొని, ఆ కర్మ సిద్ధాంత విషమయులను నేను ప్రకటన చేయుచున్నాను. ఈ ప్రకటించిన విషయములు ఫ్రండ్స్ సొసైటీ స్థిరపరచి అనుమతి పొందినవి. ఆత్మవిషయిక పార్టికిల్స్‌గా ప్రండ్స్ సొసైటీ స్థిరపరచి అనుమతించినటువంటివిగా గుర్తించాలి.

భగవంతుని తెలుసుకొనుటకు చేయు ప్రయత్నములో చివరిగా తెలియబడేది బ్రహ్మ సత్యం జగత్ మిథ్య అని చెబుతారు. ఇది కాదు ఇది కాదు



అని వెతుకుతూ పోతే చివరకు మిగిలేది నేను. ఆ నేనే పరబ్రహ్మం అని శంకరభగవద్పాదులు వేదముల ద్వారా నిరూపించుట జరిగినది.

మనయోగము మనము(జీవులు), మనము చూచుచున్న జగత్తు కూడా సత్యమే అనే ప్రాతిపదికను ధృవీకరించుచూ తదనుగుణంగా ఈ జీవుల మూలము జీవుల గమ్యమును నిర్ణయించి ఆ లక్ష్యమునకు మార్గమును చూపుచున్నది. శంకరభగవద్పాదులు చెప్పినట్లు ఇది కాదు ఇది కాదు అనుచూ పోవుట వలన మనకు తెలియునది వారు చెప్పినట్లే ఉండును. ఒక స్థితిలో కనపడేది మాంగీ మూలము. ఇదియే చివరి ఘట్టము అనుకొనుట జరుగును. అందువలననే ఈ సృష్టికి మూలము శక్తి అనుట జరిగినది. ఈ సృష్టికి మూలము ఎనర్జీ ఫారమ్ కాదు అని మాస్టరుగారు ఏ విధముగ వివరించిరో తరువాత తెలుసుకుందాము.

నేను, నాచుట్టూ ఉన్న ఆవరణను గమనించుట, ఆ ఆవరణలో నాకు కానిదానిని తొలగించుట చేయుచూ పోయిన చివరగా నేను వేరు నాచుట్టూ ఉన్న మాంగీ వేరు అనే అభిప్రాయము కలుగును. అప్పుడు ఉండేది నేను, నాలోని పరబ్రహ్మము, నాదికాని నా చుట్టూఉన్న విశ్వము అనేవి అవగతమగును. ఆ తరువాత ఇంకనూ పరిశీలించిన నేను నాలోని మలినములు, నాలోని పరబ్రహ్మము మిగులును.

నాలోని మలినములు తీసివేయబడ్డతరువాత నేను, నాలోని పరబ్రహ్మము మాత్రమే మిగులును. పరబ్రహ్మము నేను లో చేయవలసిన పని ఇంక లేక పోవుట వలన ఇంత వరకు నాలో పనిచేసిన కారణము అయిన పరబ్రహ్మము యొక్క సంకల్పము దానంతట అదే అణగి పోవును. చివరకు ఆ స్థితికి చేరిన నేను, నాలాంటి అనేక అస్థిత్వములు స్పెసిఫిక్ ప్యూర్ లుగ మిగులును. ఇదియే ప్యూర్ స్పెసిఫిక్ స్పెసిఫిక్ ప్యూర్ లను తయారు చేయు విధానము. ఇదియే మన యోగ లక్ష్యము.

మనయోగములో చెప్పబడు ఏవిషయమునయినను ఈ కోణములో ఈ లక్ష్య మార్గమున చూచిన అర్థమగును. అది ఏవిధముగ ఉండునో మనము మనయోగమును తరచి చూడవలసి ఉన్నది.

## 3.1.1914 - తృప్తి

**No action.**
**No obstacle**

**The above two states continued is "Thripthi" (తృప్తి) i.e. No 'want' No "Vyapakam" i.e. "cooled"**
**This is called "SHYNE" – Not.**
**Inertia = Trying no obstacle.**
**Shine limit no obstacle in action. These three states continued is "cooled".**

పరబ్రహ్మము అనగా నిర్గుణము, నిరామయం, నిర్వికారం, కానీ సర్వ శక్తిమంతుడు, సర్వజ్ఞుడు, సర్వాంతర్యామి. కానీ మనము చూచుచున్న అనుభవించుచున్న జగత్తు అంతా దానినుండి ఆవిర్భవించినది, ఇంకనూ ఆవిర్భవించుచున్నది లేక సంభవించినది, సంభవించుచున్నది. ఇది ఏమీ లేనిదాని నుండి సృష్టింపబడుచున్నది. ఈ విధముగ ఏమీ లేనిదానినుండి ఎన్నో విధములుగ సంభవించటము మహాద్భుతము. ఇది మానవ మాత్రులు ఊహించుటకు వీలుకానటువంటిది.

మాస్టర్ సి.వి.వి. గారు పరబ్రహ్మమును గురించి ఒక నూతన వివరణను ఇచ్చిఉన్నారు. అక్కడ నిత్యమైనటువంటిది, హద్దులులేని అనంతమైనటువంటిది, ఒకటి ఉన్నది. దానిని "ఎవర్" (ever) అని అన్నారు. ఇది కాలమునకు అతీతముగ అనగా కాలమునకు సంబంధములేకుండా ఉండును. ఇది గ్రహింపునకు అందనప్పటినుండి అట్లా ఉన్నది. (It is having 'no want', 'no action and 'no vyapakam'. Nothing bored it and no one approached even) దీనికి ఎలాంటి కోరికా లేకుండా ఎలాంటి క్రియా చేయకుండా ఎలాంటి వ్యాప్తి లేకుండా ఉన్నది. దీనిని ఏ శక్తి కూడా తొలచ లేదు. దీనిని ఎవ్వరూ చేరలేరు. దీనిని "ఎవర్" అని అన్నారు. ఇది అనంతమైన "తృప్తి" ని కలిగి ఉన్నది.

తృప్తి : ఎలాంటి కోరికా లేదు. No want,
ఎలాంటి వ్యాప్తి లేదు. No vyapakam



ఎలాంటి అడ్డూ లేదు. No Obstacle
అలాగు ఉంటూ ఉన్నది. Continued.

ఆవిధముగ ఎవ్వరికీ అంతుపట్టని తెలియబడని స్థితిలో ఉన్నదానిని "ఆరిజిన్" అన్నారు. ఎలాంటి వ్యాపకము లేనటువంటి దానికి సృష్టి చేయాలి అనే ఆలోచనతో అది ప్రొలాంగ్ అయినది. ప్రొలాంగ్ అనగా (an activity ever going on) ఆ కార్యక్రమమునకు అవసరమైన కార్యసమర్థత నిరంతరముగ కొనసాగుట. ఏ లక్ష్యముతో అయితే ఈ వ్యాపకత్వము నిరంతరముగ కొనసాగుచున్నదో ఆ లక్ష్యము నెరవేరువరకు అది, కార్యనిర్వహణ సమర్థత కొనసాగుచునే ఉండును. ఆ కార్య నిర్వహణ సమర్థత ఎప్పటికప్పుడు పరిణతి చెందుచూ అభివృద్ధి చెందుచూ పరిణామ క్రమవికాసముతో ముందుకు సాగుచున్నది. ఈ క్రమ వికాసము నిరంతరము సాగుటచే అది నియమిత హద్దులు లేనిదిగా (అన్ లిమిటెడ్) ఉన్నది.

ఈ సృష్టి అంతము లేకుండా కొనసాగుట వలన ఈవిధమయిన అవిశ్రాంత క్రమవికాసమును కలిగి ఉండుట వలన ఈ సృష్టిని అనంతము అనియు, దీనికి మూలము (ఆది) అయిన దానిని అనంతము లేక అనంతుడు అని అనెదరు. వాటి వాటి కార్య విధానము వలన అవి అనంతులుగా పిలవబడుచున్నవి. ఇవి రెండూ ఒకే విధానములోని కార్య కారణములు. అనంతము అనే పదము పరబ్రహ్మమును ఉద్దేశించి ఆవరణ పరముగ చెప్పబడినది. విశ్వము పరముగ విశ్వములో జరుగు క్రియా విధానము పరముగ చెప్పబడినది. అనంత పరబ్రహ్మములో విశ్వము కొంతభాగమే. అందువలననే శ్రీమదఖిలాండకోటి బ్రహ్మాండములకు అతీతమై వెలుంగుచున్న ఆ ఆది, ఆ పరబ్రహ్మము అని పరబ్రహ్మమును సంభోదించుట జరుగుచున్నది.

మిగతా . . . . . రాబోవు సంచికలో

# భ్రక్తిరహిత తారక రాజయోగము అనగానేమి

మాస్టరుగారి స్వహస్త లిఖితమైన ఆదేశమొకటి ముద్రితముగాక మీడియం పోతరాజు నరసింహంపంతులుగారింటనున్న దీనిని మాస్టారు యోగాజర్నలు ఏప్రిల్ జూన్ 1971 సంచికలో ఆంగ్లమున ప్రచురించిరి. మాస్టారుగారు 1910లో యోగా స్కూలు ఫ్రెండ్స్ సొసైటీని స్థాపించి ఇండిపెండెన్సు డిక్లరేషను ఇచ్చిన తరువాత ఇచ్చినదిగా భావించి, హయ్యర్ మాస్టర్ అను వ్యాసమును సంక్షిప్త తెలుగు తర్జుమాను (అది మాస్టరుగారి ఆదేశమే గనుక) జిజ్ఞాసువులకందజేయు తలంపుతో ముద్రణ జరిపించితిమి.

కర్మనాచరించుటకుద్యుక్తుడైన జీవుడు ఏ కర్మవైపు బుద్ధిని మరలించునో ఏ పనికి కారణ భూతుడగునో అది ఆతని యొక్క అంత:కరణ ప్రవృత్తిని బట్టియు, జన్మజన్మార్జితమైన అనుభూతులు లేక వాసనలమీద ఆధారపడి యుండును. పరిణితి చెందిన జీవుల లక్ష్యము తమ అనుభూతి కనుగుణంగా కార్యాచరణకు బుద్ధిని మరలించుట కొరకు సరియగు యోగ మార్గమునకు మరలించును.

అనేక లక్ష్యములతో లగ్నమైయున్న జీవులను ఈ యోగ మార్గమునకు త్రిపుట అనే నా లక్ష్యము అనేక జీవులు అనేక విధములుగ నున్నారను భావనపై ఆధారపడియున్నది. భిన్నమార్గముననున్న జీవుల తలంపులను ఈ యోగ మార్గమునకు మరలించుటకు వారివారి ఆత్మల ద్వారానే (నేను చేయు యత్నము) వారు అందుకొను పద్ధతి ప్రతి జీవుని విషయంలోను ప్రత్యేకించి యుండును. కానీ నేను వివరించు మార్గము ఆయా వ్యక్తులకు (ఈ యోగానుయాయులకు) వారి వారి శరీర స్పందనలు సరిచేయుటకు నేను ఇచ్చెడి వివరణ తర్వాత అందగలదు.

నేనిచ్చెడి సిద్ధాంత వివరణ అనుయాయులకు వేర్వేరు విధములుగ వారి వారి భౌతిక పరిణామ దశ కనుగుణముగా కనుపించును. భౌతికముగ దేహికి భౌతికాంతరాత్మను ప్రతిష్ఠింపజేయుటకు ఆయా జీవుల భౌతికానుభూతులే ఆధారము. వీనిని యోగ మార్గమునకు మరలించు సమయంలో సరిదిద్దు చర్యలలో రెండు విషయములు గలవు 1) ముందు మంచి మాటలతో చెప్పుట 2) హెచ్చరిక చేయుట.



చివరకు కఠిన చర్య గైకొనుట అనగ భౌతిక ప్రకృతిలో నున్నటువంటి అవరోధము దాటుటకు కోరిక లేక సంకల్పము దానిని పొందుటకు ఆతురతతో వేచి యుండుట. అందుకొరకు ప్రార్థించుట అది కావలెనని, దానిపై గుత్తాధికారము గైకొనుట కొరకు ప్రకృతి యొక్క సదనుగ్రహమునకున్నూ భౌతికనుభవములతోనున్న జీవునకు సరిహద్దు గోడదాటుటకు నేను చేయు ప్రయత్నములో మంచి మాటలు, హెచ్చరిక లేక శిక్షించుటలో ఒకప్పుడు దుర్భరమైన బాధ కలుగవచ్చును. ఈ కడ పరిణామమునకు వందలాది సంవత్సరములుగ స్థూలపదార్థముగనున్న దానిని పనికి వచ్చు సూక్ష్మపదార్థముగ మార్చుటకు నేను నా యోగ మార్గములో మిమ్ము సరిద్దిద్దు క్రమశిక్షణ వారి వారి అవసరములకు సరిపడు రీతుల నుండును.

ఈ లీలా నాటకములో ఇట్టి సవరణ జీవులకు ముందు నుయ్యి వెనుక గొయ్యి అను భావముతో సంభవించుచున్న సాధకునకు ఈ పరిధి వెలుపల నల్లాడుచున్న వానికి ఈ మార్గమున ప్రవేశించుటకు చూపిన కారణభూతమైన జ్ఞానము వల్లనే ఇట్టి సవరణ జరుగును. దీనికి సంబంధించిన సూత్రములు, అందుగురించి యున్న శాస్త్రములు పుస్తక పరిజ్ఞానము ద్వారా సాధకులు వారివారి ప్రాథమిక జ్ఞానమును విస్తరింప చేసికొని శక్తిసామర్థ్యములను, బుద్ధిబలమును పెంచుకొని మెదడును యోగమార్గమున కనుగుణముగాను మంచి త్రోవను నడచుకొనుటకు ఈ సూత్రము లేర్పడినవిగ భావించవలెను. ఏ బండికైతే నేను చక్రముగ నుంటినో దానికి అనగా ఆ మార్గమునకు వచ్చుటకొక అడ్డంకి గలదు. అదే సాధకుని భౌతిక ప్రవృత్తి. దానికి లోబడకుండ సాధకుడు నా మార్గమువైపు మరలుటకు ప్రయత్నించవలెను. అప్పుడు అడ్డంకి తొలగించి నేను మీకిచ్చిన వాగ్దానము ప్రకారము అవరోధము తీసివేయుట అనే పని నాది. వివిధ ప్రకృతులుగల్గిన సాధకుల మార్గములలో వారు వారు అర్థముజేసికొను తీరులలో వారువారు పొందు ఆనందానుభవములతోబాటు, అడ్డంకులు కూడా రాళ్లలాగ అడ్డుపడుచు సర్వ ప్రపంచభారమును మోయుటకో యనునట్లు జరుగుచుండును. స్వభావసిద్ధముగ ప్రకృతి చేయుచున్న ఈ పనికి సాధకుని మనఃప్రకృతుల నుంచి వచ్చే భావనలు, మేధాబుద్ధులును, యోగ మార్గమునకు పనికి వచ్చు రీతిలో పరిణామము చెందునటులుండవలెను.

ఇందువలన కలుగు బాధలును అనేకములు కలవు. కనుక మంచి మంచి సూక్తులను ఒక చెవితో వినుట రెండవ చెవి నుండి వదలివేయుటతో చాలదు. నేను వేర్వేరు ప్రవృత్తులనుండి నా ప్రవృత్తి మార్గమునకు మరలించుటకు చేయుచున్న ఈ ప్రయోగములో మీ మీ చోట్లలో మిమ్ములను బంధించి నేను పైన ఉదహరించిన సూత్రముల కనుగునముగ మిమ్ములను బాధ పెట్టవలసి వచ్చినప్పుడు నాకు కూడా బాధ కలుగును. అప్పుడు కాని సాధకులు వారి పాక్షిక బుద్ధులను వారివారి అడ్డగోలు మనః ప్రవృత్తులను మరల్చుకొని సూర్యతేజస్సును బోలు కాంతితో వెలుగుచున్న నా బాటకు రారు.

సి.వి.వి.

## యోగారంభము ఉద్దేశ్యములు 1910

(ఈ యోగము యొక్క లక్ష్యములు గమ్యస్థానము అను శీర్షిక క్రింద శ్రీ మాస్టరుగారు అరవములో సెలవిచ్చిన దానికి అనువాదము)

శాస్త్రములను జాగ్రత్తగ లోతుగ పరిశీలించి మన పూర్వులచే నిర్ణయించబడిన పద్ధతులనే ఆజన్మాంతము మన ప్రజలు అనుసరించుచున్నారు. వివిధ వర్ణములకు ఉచితమైన నైతిక ప్రవర్తనలు సృష్టికర్త యొక్క ఆరాధన విధానములు వేరువేరుగా వర్గీకరించబడియున్నవి. పతివ్రత తన భర్త అనుసరించు మార్గమునకు అనువర్తినిగ వ్యవహరించినట్లు మనమును పై శాస్త్రవిధానములను అంధప్రాయముగ అనుసరించుచు మన స్వబుద్ధిని ప్రయోగించుటకు ప్రయత్నమైనను చేయుటలేదు. సంసారము, సంతానమును సాకులతో తృప్తిచెందుచు వార్ధక్యదశలో ఈ జీవితములో మనము మన కర్తవ్యము నెరవేర్చుకొంటిమనియు ఉత్తరోత్తరా మంచి జన్మ లభ్యమగుననియు సంతృప్తి చెందుదుము. కానీ ఈ రకమైన జీవితము వలన 1. సృష్టికి కారణమేమో 2. మనమెందులకు జన్మించితిమో 3. ఇంకెన్ని జన్మలెత్తనుంటిమో 4. దీనికంతటికి గమ్యస్థానమేదియో 5. మనకీ సంతానము ఏల ఎందుకు ఏర్పడుచున్నదో



అవగాహనయుగుట కవకాశములేదు.

గృహస్థాశ్రమములో ఈ ప్రశ్నలను పరిశీలించి సరియగు సమాధానము పొందు తీరుబడి యుండదు. ఒక సమాధానము పొందవలయుననిన దానిని గురించి జీవితమునంతయు చీకటిలోనే గడపుచుంటిమి. కనుక తగిన జాగ్రత్త పొందిన వారమై ఈ గూఢ విచారణకు అనుభూతికి కొంతకాలమును వినియోగించవలసి ఉన్నది. అందులకే అందరకి ఈ రహస్యమును సులభముగ అవగాహన యగునట్లు చేయుటకు ఈ సంఘము స్థాపించబడినది.

జ్ఞానప్రాప్తికి జీవిత విధానము సుగమము చేసికొనుటకు, భగవంతుని భక్తితో ఆరాధించుటకు, శాశ్వతత్వములో మనస్సును అనుసంధానము చేయుటకు పెద్దలు కొన్ని విధానములు సూచించియున్నారు. కాని వీనిననుసరించుట కష్టసాధ్యమైన పని. అంతేగాక అవి పునర్జన్మలకు దారి తీయునవిగ నున్నవి. ఎంత ధనికుడుగాని నిర్ధనుడుగాని, జ్ఞానిగాని, అజ్ఞానిగాని సృష్టికి కారణము సృష్టిరహస్యము సులభముగ గ్రహించు విధము ఈ యోగమున తెలుపబడును. వైవాహిక జీవితమును విడనాడకయే పూర్ణ జ్ఞానము సంపాదించుటకు నూతనమార్గము ఇందు లభించుచున్నది. వ్యాధి, వార్ధక్యము, మరణములనుండి కూడ విముక్తి పొందవచ్చును. మనమేగాక మనకత్యంత సన్నిహితులకు కూడా ఈ ఫలితము లొనగూడగలవు.

మనమెవరమో ఇచటకేల వచ్చితిమో, ఎచటికి వెళ్లచుంటియో తెలిసికొనవలెననిన యోగసాధన మవసరమని అందరంగీకరింతురు. కుండలినిని మేల్కొల్పుట యోగ సాధనకు ముఖ్యమని యోగ సాంప్రదాయము స్పష్టపరచి ఉన్నది. కుండలినీ యోగ విధానములో కూడా అనేక విధములగు బేధము లున్నవి. వీనిలో రాజయోగ ముత్తమమని ఫతంజలి మహర్షి సిద్ధాంతీకరించి ఉన్నాడు. ఈ రాజయోగమునకే అష్టాంగ యోగమను మారు పేరుగలదు.

దీని ప్రకారము నిశ్వాసానంతరము కుండలినీశక్తి యొక్క ప్రభావముచేత

బహిర్ చైతన్యము అంతరించి సమాధిదశ సంప్రాప్తించును. ఈ స్థాయినందుకొనుట, యందెక్కువ కాలము మని ఉండుట, బహుకష్టసాధ్యమైనది. కుండలినీ శక్తియే అంచెలవారిగా పరిపూర్ణదశకు చేర్చునని చెప్పబడియున్నది.

దీని పర్యవసానము మన పెద్దలు చెప్పినదాని కనుగుణముగనే యున్నది. అనగా నశ్వరమైన ఈ శరీరము నిష్ప్రయోజనమైనదనియు, దానికి క్షీణగతి తప్పదనియు కనుక సూక్ష్మశరీరమునే శుద్ధి చేయుచు, గత స్మృతులను తుడిచిపెట్టి నిర్వికల్పస్థితికి చేరుకొనుటే పై రాజయోగము యొక్క ఆశయము. మనము ఈ శరీరమందే యుండి ప్రభునియొక్క అనుభూతిని పొందలేమని దీనివలన స్పష్టమగుచున్నది. మన పెద్దలు సృష్టి క్రమమును సాంఖ్య పథమని నుడివి ఉన్నారు. వేదాంతులు, అంతయు శుద్ధచైతన్యములో సంభవించుచున్నదని వక్కాణించుచున్నారు. మరి కొందరు భగవానుడు నామరూపములతో పరిమితుడై సాకార రూపమున సృష్టిని లీలామాత్రముగ నిర్వహించుచున్నాడని అభిప్రాయపడుచున్నారు. ఈ విభిన్న ప్రవచనములలో ఏది ఆమోదయోగ్యమను సందేహము పొడసూపక మానదు. సృష్టికి మూలకారణమైన సత్యము ఒకటియే అయి ఉండవలెను. దానిని తెలిసికొనుటకు ఒకే మార్గముండవలెను. అయినప్పుడు ఇన్ని విభిన్న మతములు, సిద్ధాంతములు ఎందుకున్నవి? అట్లుండుట భగవత్సంకల్పము చేతనేనా? అన్ని మతములు ఒక దానివెంట నొకదానిని అనుసరించి చూచుట వివేకవంతమైన పనికాగలదా? ఇట్లు చేసినచో ఆచరణలో మనము పొందే అనుభూతి శూన్యమే కాగలదు.

సమస్త మానవాళి ఎట్టి మినహాయింపులు లేక ఈ శరీరములో నుండియే భగవత్ జ్ఞానము పొందవచ్చును. కుండలినీ మార్గమున పొందబడు పూర్ణస్థితిని చైతన్యముతో పొందుట సాధ్యము. సందేహములన్నియు అతః స్ఫురణ వల్లనే నివారించుకొను ప్రజ్ఞ లభించును. పై కారణములను పురస్కరించుకొని నవ్య లక్ష్యములను సాధించుటకు మార్గ దర్శకముగ ఈ సంఘము స్థాపించబడినది.

మాస్టరు సి.వి.వి



# Symbols - Explanation

## Line , Row and Angle

. . . . గతసంచిక తరువాయి

**4.Commit heart beating frame pressure angle.**

ఒక ఫ్రేమ్ ఫారమ్ అగుటకు కావలసిన పరిస్థితులు ఆ ఫ్రేమ్ లో ప్రిన్సిపుల్స్‌గా ఉంటవి. ఒక ఫ్రేమ్ ఫారమ్ అయి ఆ తరువాత ఫిగర్ అవుతుంది. ఆ ఫిగర్ కు కావలసిన స్పందన, క్రియా శక్తి ఫ్రేమ్ నుండి ఫారమ్ కు ఫారమ్ నుండి ఫిగర్ కు వస్తుంది. ఫ్రేమ్ సెంటర్స్ వత్తిడులతో యాంగిల్ సెంటర్స్, హార్ట్ బీటింగ్ అనే క్రియా విధానమును హార్ట్ కు వప్ప చెప్పుట జరుగును. హార్ట్ బీటింగ్ యొక్క క్రియా విధానమును క్రమబద్ధీకరించవలయునన్న దానికి క్రియా శక్తిని ఇచ్చు ఫ్రేమ్ సెంటర్స్‌ను బాగుచేయవలసి ఉంటుంది.

గుండెకు సంబంధించిన ఆపరేషన్ చేసేటప్పుడు గుండెను శరీర భాగములనుండి వేరుచేసి ప్రక్కన పెట్టినప్పుడు అది కొట్టుకొనక ఊరక ఉండి మరల దానిని అవయవ భాగములకు అనుసంధాన పరచినప్పుడు యదావిధిగా గుండె కొట్టుకొనుట మొదలు పెట్టుట జరుగునట. అనగా ఇది గడియారములోని ఒక పళ్ళచక్రములాంటి యంత్రభాగము మాత్రమే. పళ్ళచక్రము కదులు తనము దానికి అనుసంధాన పరచిన స్ప్రింగ్ నందు కలదు కానీ దానిని స్పందింపచేయునది దానిలో లేదు అని అర్థమగుచున్నది. అదే విధముగ గుండెను స్పందింపచేయునది ఫ్రేమ్ సెంటరులో కూడా లేదు.

ప్రేమ్ లో అనేక అస్థిత్వములు కలవు. అవి అనేక యాంగిల్స్ అల్లికలుగ అనేక విధములుగ ఉన్నవి. ఈ యాంగిల్స్ తన ప్రేమ్ కు బయట గల ఫోర్సుల వలన ఏర్పడిన వత్తిడిలు మరియు ఆ ఫ్రేమ్ అంతరముగ దాని మూలము (సోర్సు) ఇచ్చు ఫోర్సుల సంయుక్త స్పందనలను తన క్రింది స్థాయిలకు ప్రసరింపచేయుట వలననే వాటి అధీనములోనే గుండె కొట్టుకొనుట జరుగుచున్నది.

పై స్పందనల కంటే లోతైన స్పందనలు, వేగవంతమైన స్పందనలు ఈ

ఫ్రేమ్ మీద పనిచేసినట్లయిన గుండె కొట్టుకొనుట ఆగిపోయినను సిస్టమ్ మాత్రము పనిచేయుచునే ఉండును. ఈ విషయములు యం.కోర్సు నందు విపులముగ చర్చించుట జరుగును.

బుధ రెగ్యులేషన్స్ లో ఈ క్రింది నామమును పరిశీలిద్దాం.

563. **Greatest meridian keep up mental latitude longitude working lavitation principles right angle rings.**

గ్రేటెస్ట్ మెరిడియన్ : ప్రతి ఇండివిడ్యువల్ కు అంతరాంతరమున పనిచేయునది గ్రేటెస్ట్ మాత్రమే. అనగా పరబ్రహ్మము స్థానమే ప్రతి ఇండివిడ్యువల్‌కు గ్రేటెస్ట్ మెరిడియన్. (మెరిడియన్ అనగా వివరించి ఉన్నాము) గ్రేటెస్ట్ ద్వారా ఇండివిడ్యువల్ అంశలు లేక మెరిడియన్ అంశలు ప్రభావితమై ప్రాణ ప్రవాహము ద్వారా వెలుగులను అన్ని లెవెల్స్‌లో ప్రాకాశింపచేయును. ఈ ప్రిన్సిపుల్స్ యొక్క ప్రవాహము పై లెవెల్ నుండి క్రింది లెవెల్ కు వర్టికల్ గా వచ్చి ఆ లెవెల్ లో హారిజాంటల్ గా నిండుచూ (రైట్ యాంగిల్ ప్రిన్సిపుల్ వర్కింగ్) ఆ లెవెల్‌ల్ లోని తన హద్దులను సంపూర్ణముగ నింపి అందు గల ప్రతి లాటిట్యూడ్ లాంగిట్యూడ్ స్థితులను అనగా ఆ లిమిట్ లోని రేఖాంశ అక్షాంశ బిందువులనన్నింటి యందు లేక ప్రతి అణువునందు తన ప్రిన్సిపుల్స్ తో అనగా నిర్మాణ సూత్రములతో వర్కింగు జరుగునట్లు గా రైట్ యాంగిల్ గా నిండునటుల ప్రాణ ప్రవాహము చేయును. అనగా ఈ నామము ద్వారా గ్రేటెస్ట్ నుండి వచ్చు నూతన నిర్మాణ సూత్రములు ప్రతి లెవెల్ లోని తన లిమిట్ నందు గల ప్రతి అణువునందు ఏర్పరచుటకు ఇవ్వబడిన నామము.

633. **Equator swellings Ego stone methods Mercury principles mental lavitation right angle rings.**

ఈక్వేటర్ స్వెల్లింగ్స్ : ఒక లిమిట్ యొక్క గోళమధ్యరేఖ (భూమధ్యరేఖ లాంటిది) ఉబ్బుట అనగా ఒక లిమిట్ ఉబ్బుట లేక వ్యాకోచించుట

ఇగోస్టోన్ మెథడ్ : రూపనిర్మాణములో నిర్వాణ లెవెల్ యొక్క క్రమ విధానము లేక రీతి. అనగా టెండర్ సిస్టమ్‌ను నిర్మించుటలో ప్రక్షాళన చేయుటలో



నిర్వాణ లెవెల్ విధి విధానము.

మెర్క్యురీ ప్రిన్సిపుల్స్ : బుధ గ్రహము ద్వారా పని చేయు నిర్మాణసూత్రములు

మెంటల్ లావిటేషన్ : అస్థిత్వపు గ్రాహ్య స్థితి లేక అస్థిత్వపు వెలుగులు ఆ గోళము అంచుల వరకు నిండుట.

రైట్ యాంగిల్ రింగ్స్ : పైలెవెల్ ఉండి క్రింది లెవెల్ కు ధారగా నిర్మాణ సూత్రములు దిగివచ్చి ఆలెవెల్ లో హారిజాంటల్‌గా నిండు విధానము.

ఒక లిమిట్ యొక్క గోళమధ్యరేఖ ఉబ్బుట అనగా ఒక లిమిట్ ఉబ్బుట లేక వ్యాకోచించుట, రూపనిర్మాణములో నిర్వాణ లెవెల్ యొక్క క్రమ విధానము లేక రీతి, బుధ గ్రహము ద్వారా పని చేయు నిర్మాణసూత్రములు అస్థిత్వపు గ్రాహ్య స్థితి లేక అస్థిత్వపు వెలుగులు ఆ గోళము అంచుల వరకు నిండుట, పైలెవెల్ నుండి క్రింది లెవెల్ కు ధారగా నిర్మాణ సూత్రములు దిగివచ్చి ఆలెవెల్ లో హారిజాంటల్‌గా నిండు విధానము, టెండర్ సిస్టమ్ మును నిర్మించుటలో ప్రక్షాళన చేయుటలో నిర్వాణ లెవెల్ విధి విధానము, ఇవి అన్నియును రైట్ యాంగిల్ వర్కింగ్ ద్వారా ఇవ్వబడుటకు ఇచ్చిన నామము.

మనము ఇప్పటి వరకు పాయింట్ కు డైమెన్షన్ లేదనియు, ఒక స్థానము ప్రదేశము, ఉనికి, మాత్రమే ఉండును. లైన్ లనగా ఒక డైమెన్షన్ కలదనియు, ప్లేన్ అనగా రెండు డైమెన్షన్‌లు కలదనియు, సాలిడ్ అనేది మూడు డైమెన్షన్స్ కలది అని అర్థమగుచున్నది. కుండలిని అనేది త్రీ డైమెన్షన్స్ కల అతి సూక్ష్మ మైన సాలిడ్ కోణము అనేది రెండు డైమెన్షన్స్‌లోను, మూడు డైమెన్షన్స్ లోను ఉండుటకు వీలు ఉన్నది.

ఎన్నో నామములలో యాంగిల్ గురించిన ప్రస్థావన చేయబడినది. మనము ఇక్కడ చర్చించని అనేక విషయములుకూడా కలవు. రొటేషన్ యాంగిల్, ఆర్క్ యాంగిల్, ఆర్క్ అండ్ లైన్ యాంగిల్ మొదలగునవి కలవు. వాటిని సందర్భానుసారముగ వివరించుట జరుగును.

మిగతా . . . . . . . రాబోవు సంచికలో

# మాస్టర్ యం.బి.యస్. గారి లేఖలు - యోగ విషయములు

**1. శ్రీ కె.సీతాపతిరావు గారి లేఖలనుండి సంగ్రహితము.**

**4-5-1952 :** మార్చి **21**న **New speed touch** (హయ్యర్ లెవెల్స్ నుండి నూతనముగా వేగము సంతరించుకొని ఒక్కసారిగ క్రిందికి దిగివచ్చిన మాస్టరుగారి కరుణా ప్రవాహము) ని గ్రహించటమైనది. ఇలాంటి సంఘటన క్రిందటి సారి నాల్గు సంవత్సరాల క్రిందట జరిగింది. అప్పుడు దాని ప్రభావము ఎంత ఉధృతంగా ఉన్నదంటే, ఒక సెకండులో నూరవ వంతు సమయంలో ఆ "స్పీడ్ టచ్ " గ్రహించిన తరువాత నాకు వారం రోజులు నిద్రాహారాలు లేవు. ఇప్పుడు నేను గ్రహించిన శక్తి **(grace or energy)** ఇంకా శక్తివంతమైనది. ఈ సారి వెనుకటి మాదిరిగానే 13 రోజులు బాధ పడ్డాను. శరీరంలో అమితంగా వేడి, ఎక్కడ లేని వసరు వమనముల ద్వారా, మోషన్స్ ద్వారా బయటికి నెట్టివేయబడింది. జీర్ణ వాహిక మొత్తం వచ్చి పుండులా అయింది. మూడు నాలుగు రోజులు ఇలా గడిచింది. యోగ మిత్రులకు ఈ విషయం తెలిసి పుష్కలంగా పళ్ళు తీసుకొని వచ్చారు. ఇప్పుడు పండ్ల రసమే నా ఆహారము, అదే ఎక్కువగా తీసుకుంటున్నాను. నీరసం వల్ల కంఠధ్వని నన్నగిలింది. మామూలు స్థితి ఇంకా రాలేదు.

ఒక్కసారిగ శక్తి పాతమగుటచే రక్తము ఇగిరిపోయింది **(evaporated)** ఇది నెమ్మదిగా ఎడ్జస్ట్ కావాలి. నేను సెంటరుమాన్ గా వర్కు చేస్తుండటము వల్ల ఇలాంటి అనుభూతికి లోనయ్యాను. పరమేశ్వరుడు ఆకాశమునుండి మహోధృతంగా క్రిందికి దిగివచ్చు ఆకాశ గంగా ప్రవాహముయొక్క తాకిడిని ప్రథమంగా గ్రహించినట్లు నేను కూడా విశ్వమానవ కల్యాణానికి, యోగ సాధకులకొరకు, ఆ శక్తి మొదటి తాకిడిని తట్టుకొని, ఆ తరువాత అందరకు పంచి ఇవ్వాలి డిస్ట్రిబ్యూట్ చేయాలి అయినా ఫరవాలేదు, కొద్దిరోజులలో నేను మామూలు స్థితికి చేరుకుంటాను.

యోగ సాధకులమైన మన నడవడికి ప్రేమ, జాలి, పవిత్రత, సహకారము అనేవి గీటు రాళ్ళు గా ఉండాలి. నీ ప్రయత్నము ఫలించాలని నా కోరిక. మాస్టరుగారు నిన్ను క్షేమంగా ముందుకు తీసుకు పోతాడు.తరచు 'మాస్టరు' గారిని తలచుకుంటూ ముందుకు సాగిపో.

మిగతా . . . . . . . రాబోవు సంచికలో



# మిత్ర వాక్యములు

■ పలువిధములగు నిరుపయోగమైన తలంపులను కలిగియుండుట చేతను, నిస్సారమగు వెర్రిభ్రాంతులను, వేలకొలది సంకల్ప పరంపరలను మనస్సున కెక్కించకొనుట వలనను, సాధకుని హృదయము, మానసము, బలమగు వ్రణములచే పీడింపబడుచున్నది, మనస్సునకు భగవద్రక్షణా కవచమును ఏర్పరచి యోచనా ప్రవాహములను, త్రోవదప్పి అటునిటు సంచరించు మనస్సును నిలకడచేసి సాధన సాగించవలయును.

■ ఇంద్రియములను, మనస్సును స్వాధీనమందుంచుకొనుటకు అవసరమైన శక్తిని నాయందు ఉద్భవింపచేసి నాకు ఆధ్యాత్మిక శక్తిని నాలో కలుగునట్లు నన్ననుగ్రహింపుము అని సాధకుడు సంకల్పము చేయుచుండవలయును.

■ సాధకులు తమకు సర్వ సాధారణముగ వచ్చు సంపద, గౌరవ మర్యాదల కన్న అధికమైన గౌరవ మర్యాదలను ఆశించక, ఉన్న వాటితో తృప్తిగ జీవితమును గడుపుటకు అలవాటు పడవలయును.

■ కరుణ అను పదమునకు సరియగు నిర్వచనమును తెలియగోరుటకంటే అనుభవపూర్వకముగ కరుణయన నేమియో తెలియుట సరియైన పద్ధతి.

■ సర్వవ్యాపి, సర్వాంతర్యామి, ప్రతి జీవియందుండి ప్రతి జీవికి ప్రతి క్షణము అనుగ్రహ బోధనలను అందించు కరుణామయుని గమనించు శక్తి సామర్థ్యములను పొందవలసినది.

■ శాశ్వతమగు సౌఖ్యమును, ఉత్కృష్టమగు శాంతమును, విశాల హృదయమును, సర్వులయెడ నిస్వార్థ ప్రేమ ఉండునట్లు సాధకుడు పరిణతి చెందిననే తన సాధనకు విలువ.

■ సాధకుని ఆధ్యాత్మిక శక్తి అతని అంతరంగముననే ఇమిడి ఉన్నది. దానిని సాకారము చేసుకొనుటయే సాధన.

■ జీవులందరి ద్వారా పరబ్రహ్మము ప్రపంచమంతటను పాదములు,

హస్తములు, శిరములు, ముఖములు, కలిగియుండి, భగవంతుడెల్లయెడల ఉండి తన ప్రయత్నము అయిన జీవోద్ధరణ ను తనే స్వయముగ నిర్వహించుచున్నారు అనే గమనికతో నిర్భయంగా సాధన చేయవలయును.

■ నిత్య సత్య అమృత పూర్ణ స్వరూప సాధనే ప్రతిమానవుని (సాధకుని)లక్ష్యము. ఉత్తమోత్తమగు ఆ పదవిని పొందుటకై నీవీక్షేత్ర (పంచభూతాత్మక శరీరము) ధారివై యున్నావు. మమకారమువలన లేక అహంకారము వలన నీజీవితాశయమును మరచి యున్నావు. మహాత్ముల తోడును, సర్వదా సత్సాంగత్యమును కలిగియుండి లక్ష్యమును గూర్చి పరితపించిన, ఆత్మ సాక్షాత్కారమును గావించుకొనిన వారు రచించిన సద్గ్రంథములను పఠించుచూ, సాధన కొనసాగించినచో గమ్యమును పొందగలరు.

■ ప్రపంచమున ప్రతి నిముషము మానసము దుష్కృత్యములనొనర్చుటకై పురిగొల్పుచు మోసము చేయును. మనోకల్పితమగు భ్రాంతిచే దుఃఖములనన్నింటినీ సౌఖ్యములని తలంచుట జరుగును. గాఢ యోచనతో మాత్రమే ప్రపంచమంతయు ఒక అగ్ని గోళమువలె కన్పించును. దాని అంతర్భాగమున కామ క్రోధములనెడి ద్వివిధాగ్నులు మండుచున్నవి.

■ నిముష నిముషము యింద్రియములు మోసము చేయును. ఇంద్రియములనగా గారడీ చేయు వారలను పోలి యుండును. పాలు కొందరికి సౌఖ్యమును, మరి కొందరికి బాధను కలిగించును. రెండు గిన్నెలకు మించి మూడవ గిన్నెడు పాలు త్రాగినచో వమనమును కలిగించును. పాలు సౌఖ్యమో అసౌఖ్యమో తెలియని పరిస్థితి.

■ శాశ్వతమగు నట్టియు, వస్తుజాలముపై ఆధారపడనట్టియు ఉత్కృష్టమగు సౌఖ్యమునే సంపాదింపవలయును.

■ ధ్యానముననుసరించియే జీవితముండవలయును. ధ్యాన సమయమున ఎట్టి సద్భావములను మనస్సున ఏర్పరచుకొనియుందురో అట్టి భావముల ననుసరించియే జీవన యాత్ర నడుచుచుండును.

సేకరణ సవరణ: జె.నారాయణ మూర్తి.



# M.T.A.Letters

## Letter No:11

. . . . గతసంచిక తరువాయి

4-15 P.M. కుంభకోణం

**9/88/1 :** ఈ కొనసాగింపు భాగము గతములో వ్రాసి పెట్టిన దానికి చేర్చుకొనవలసినది.

11-15 P.M. **కుంభకోణం 13-6-1910**

**10/88/2 :** ఈ వ్రాసిపెట్టిన భాగములో తెలియజేసిన యదార్థమైన, ప్రామాణికమైన, విశ్వసనీయమైన మాటలు ఫ్రండ్స్ సొసైటీ ఉపయోగార్థము, వాళ్ళ ఎదుగుదల, వాళ్ళ పరిణితికి, వారి ప్రామాణిక, యదార్థ, స్వయంప్రవర్తకమైన దానిని ప్రోత్సహించి కన్సొలేషన్ లోనిఅంశలను ఒక చోటికి (console of consolation) చేర్చుటకు నిర్ణయించటమయినది.

(వివిధ గ్రేడ్ లలోని ఇండివిడ్యువల్ యొక్క అంశలను ఒక చోటికి చేర్చి ఒకటి చేసి వాటికి స్వయం ప్రతిపత్తి కలిగించుట మనయోగ లక్ష్యము)

**11/88/3 :** ఆత్మ విభాగములు ( పరమాత్మ, అంతరాత్మ, ఆత్మ, జీవాత్మ, కాస్మిక్ ఆత్మ, ఈ విధముగ సంబోధించబడుచున్నటువంటివి అన్నియు విశ్వాంతర్గతమైనవి. విశ్వాతీతముగ విశ్వము అంతరముగ సోర్స్, ఇండివిడ్యువల్, ఇన్నర్, సెల్ఫ్, మొనాడ్, హై, హయ్యర్, హయ్యస్ట్, మాస్టర్, యజమాని, యజమానియొక్క స్థాయీ బేధములు, మొదలగు సంబోధనలతో వచ్చును.) అయిష్టతతో ఈ కారణ విధానమును తప్పించుకొనుటకు, పగదీర్చుకొనుటకు ఉన్నను, ఒకవిధముగా మీకు (మీసొసైటీ సభ్యులకు)దీనివలన కలిగిన మేలు నిమిత్తం సంతసించి అభినందించుచున్నాను. ముందుగా తెలియజేయుచున్న వాటిని పెన్సిల్ తో వ్రాయుట వలన క్రమానుసారమైన మీ సిస్టమ్ తన లోపలనుండి బహిర్గతమగుచున్న సొంత ధాతు చలన కంపనలు, స్వభావయోచనా నిర్వహణ స్వతస్సిద్ధ తత్వజ్ఞానము యొక్క ముందుగా చేయు నిర్మాణసూత్రముల తరంగ

వివేకపు హెచ్చరికలను, అంతర్జ్ఞాన ప్రబోధకునిచే ఆలోచింపబడు అద్భుత విషయములను, వాటిని దివ్యమైనవిగా ఉత్పత్తి చేయుచున్న విధానమును, అనుమానము లేకుండా సరిచేసుకొని చూసుకొనవచ్చును. అవి సాధారణముగా దివ్యమైనవి, కానీ, అసాధారణ సంబంధముతో కూడిన లోపభూయిష్టపు గ్రహింపులు కాదు. తన స్వభావమునకు తగిన మూలమునుండి మూలములో గల అనేక శాఖ, ఉపశాఖలలోని తలంపులనుండి ఎన్నుకొనబడిన అనేక వివరముల సేకరణల, కూర్పుల కూడికగా వెలువడిన అసాధారణ వాగ్రీతి(శైలి), మూలమునకు గల ముసుగుల తొలగింపునకు ఉపయోగపడును.

**12/89/1 :** మన సొసైటీకి ఇక మీద త్రోవచూపు సమాచారములను మీరు అనుసరించుటకు ఆత్మ సంబంధ, అతి సూక్ష్మ, స్పష్టతగల, శక్తివంతమైన, చేతనత్వపు ముఖ్యాంశములను, పరులకు తెలియని, అర్థముకాని, తక్కువ విలువ గల వాటిని సహితము ఎన్నుకొని దీర్ఘ చింతన చేసి, అర్థము చేసుకొని, ఆ కర్మ సిద్ధాంత విషమయులను నేను ప్రకటన చేయుచున్నాను. ఈ ప్రకటించిన విషయములు ఫ్రండ్స్ సొసైటీ స్థిరపరచి అనుమతి పొందినవి. ఆత్మవిషయిక పార్టికిల్స్‌గా ఫ్రండ్స్ సొసైటీ స్థిరపరచి అనుమతించినటువంటివిగా గుర్తించాలి.

**13/90/1 :** సిద్ధాంతీకరణ కొరకు ఈ విశ్వాంతరాళములో ఏర్పరచబడిన చిన్న ప్రయాణము, సాధన సమయమున పొందిన దృశ్యముల నిజ స్థితిని మీడియముల అవగాహన కొరకు, నిజనిరూపణ కొరకు ఏర్పరచబడినది. (సుందరము క్రిందికి, వెంకమ్మగారు పైకి వెళ్ళి తెలుసు కొనుట జరుగును.ఇప్పటి వరకు సుందరము మాత్రమే పనిచేసిరి). నిర్మాణ సూత్రముల (కారణముల =ఫోర్స్‌ల) సాధన కొరకు, వాటి నిజ నిరూపణకొరకు, అవి ఏమిటి, అవి ఎందు కొరకు ఫ్రండ్స్ సొసైటీ దాకా వచ్చినవి, వాటిని ఫ్రండ్స్ సొసైటీ కృతజ్ఞతతో ఒప్పుకొనుట, అనువిషయములు, లోపరహితముగ, ఏనాటికానాడు, జరిగిన దానిని జరిగినట్లుగ వ్రాసెడు పుస్తకమును (diary) ఏర్పరచవలసినది. జ్ఞాపకార్థము పుస్తకములో నెక్కించు ఈ దైవీయ విషయములు స్నేహితులు అయిన ఫ్రండ్స్ సొసైటీ కి మాస్టరుగారికి మధ్య, మధ్యవర్తులుగా నున్న మాస్టరు మరియు



సుందరముల అధికారిక నూతన నిర్మాణ సూత్రములు.

**14/90/2 :** ఈ చర్చనీయాంశ విషయములు, మీలో ఒకరి ద్వారా రాబోవు నిర్మాణ సూత్రములు, మీ మాస్టరుగారు ఆపశక్యముగాని దృశ్యములు (విషన్స్)గా నున్నవి. అందువలన నేను చెప్పుచున్న ఆ వ్యక్తి ఒక మీడియమ్ అయి ఉన్నాడు. అతను తూర్పు దిశగా మాస్టరుగారి అనుజ్ఞతో ప్రయాణమునకు సిద్ధమైనాడు. అతను ప్రయాణమును 6 నెలలు వాయిదా వేసుకొన వలసినది. ఎందువలననగా ఆ నిర్ణయింపబడిన ప్రయాణ మార్గము వినబడనంత దూరముగ నున్నది. అందువలన 6 నెలలు వాయిదా వేసుకొనవలసినది. నేను ఈ విషయము 11 రోజుల క్రితము చెప్పియున్నాను. నిశ్చింతగల ఇష్టములేని భావములుగల మధ్యవర్తి తప్పనిసరిగ మిమ్ములను మార్చి, మీ ప్రయాణమును కొంత కాలము ఆపగలరని నాకు సంతోషముగ నున్నది. నా సూచనల ప్రకారము మీ అంతట మీరు మీ భావములను మీలో అణచుకొని బయట పెట్టకుందురు. ఏది ఏమైనప్పటికి అక్కడేదో ఉన్నది, అది తప్పనిసరిగ మీకు దైవీయ భావన కలుగజేయును. అది శబ్ద దృశ్యపరమైన ఆలోచనలను కలుగ జేసి పారమార్థిక, ఆధ్యాత్మిక వికాసమును, పరిణామముల విషయములను మీ దృష్టికి తీసుకురాగలదు. అప్పుడే మీ మీడియమ్స్, మరియు ఈ చిన్న విశ్వాంతరాళ ప్రయాణమును చేయబోవు వ్యక్తి(ఎవరైతే మిమ్ములను వదలి వెళ్ళాలి అని అనుకొనుచున్నాడో) మాస్టరు మరియు సుందరముల సహాయముతో మిమ్ములను అనుసరిస్తారు. అందువలన ఆయన ఆలోచనా పరంపర ఆగి పోతుంది.

**15/92/1 :** నా గ్రాహ్య స్థితిని ఇంకా బాగా వృద్ధి చేసుకొని సవరించి ఇవ్వబడిన నిర్మాణసూత్ర విషయములను నమ్మి, ఆంతరంగికముగ నమ్మి, ఆయన గురించి ఆయన, నేను ఈ విషయమునకై నియమింపబడిన వాడను అనియు, ఈ ధర్మమును నిర్వర్తించు వ్యక్తిననియు, వ్రాసిపెట్టిన వాటి ప్రకారము వాటిని సాధన చేసి ఆ నిర్మాణ సూత్రములను ఉపయోగించి మనస్సును అభివృద్ధి పరచి ప్రస్తుత క్రమభంగ స్థితిని క్రమ బద్ధము చేయుదును అని నమ్ముచున్నారని మీకు తెలియజేయుచున్నాను. నేను మీకు మీ అభిప్రాయమును, మీ బాధ్యతలను,

గుర్తు చేయుచున్నాను. మీరు వాయిదా వేయకుండా అతి జాగరూకతతో ఈ నిర్మాణ సూత్రములను సాధన చేయ వలసినది.

**16/93/1 :** భాగవత పురాణము.

ఈ సందర్భముగ మన మీడియములలో ఒకరి(పిల్లనిచ్చిన) మామగారు ఆయనంతట ఆయన, తెలుసుకొనుటకు ఇక్కడకు వచ్చి, ఇక్కడ ఉన్న పాత విధానపు దారి మళ్ళించు భావములను తెలుసుకొనెను. ఈ నిర్మాణ సూత్రముల సాధనా రూపమైన ఆధారముల ప్రకటన, ఫలితములు, వాటి స్వభావము రెండు విధములుగ నున్నదని చెప్పెను. ఈ మార్పులను పుస్తకములో ఎక్కించవలయును.

1. ఇవి జ్యోతిష్కునిచేత నిర్ధారణ చేయబడ్డవి.

2. ఫ్రండ్స్ సొసైటీ వాటిని సుందరము సహాయముతో ఆచరించి వాటిని శ్రద్ధతో విధేయతతో, బోధనల ద్వారా తెలియజేయుట.

**17/93/2 :** మీడియమ్స్:

ఇవి రెండు పార్శ్వములు కాబట్టి, "విద్యార్థి", మీ మాస్టరుగారు సూచనలను ఇచ్చినారు. దాని స్వభావము ఇప్పటికి ఉన్న వ్రాత ప్రతులు రెండు చోట్లగా ఉన్నట్లుగా వాళ్ళ దృష్టికి వచ్చినది. ఆ అనుమానితుని ఇక్కడకు రానివ్వ వద్దు. అతనికి, ఇదే సమాచారము, మాకు విశ్వమునుండి వచ్చినది అని చెప్పి అతనికి నిర్ధారణలను ఇవ్వవద్దు. ఆ విధముగ చేస్తే మీ మాస్టరుగారిని, మీ విద్యార్థిని, మీ మీడియమ్స్‌ను దుర్భాషలాడి అవమాన పరచెదరు. కాబట్టి అసత్యపు ముద్రలు ఇచ్చుట కంటే వాటిని తెరవకుండా ఉంచుట మంచిది.

**18/94/1 :** ఈ విషయము ఒక కలతలేని నమ్మదగిన సత్యములు. వ్యాకులత చెంద వద్దు. ఇవి గ్రహించదగినవియే. నిశ్చయము, నిర్ధారణలతో కూడిన సంకల్పము, ఈ విషయములను అనుసరించు వాని పరిజ్ఞానము అతని కృషిమీద ఆధారపడి పొందవచ్చును.



# M.T.A.Letters

## Letter No:12

1 P.M. **కుంభకోణం 15-6-1910**

**1/94/2 : 1.** ఈ విషయము ప్యూపుల్ మాస్టర్ మరియు ప్యూపుల్ లకు సంబంధించిన వాళ్ళ సొంత విషయము. మనము దానిని ఫ్రండ్స్ సొసైటీ విషయము అంటాము. వాళ్ళ చురుకైన ప్రయత్నము, సమయపాలన, ఆనందకరమైన సమాచారములు, వాళ్ళ నియమిత చర్య కొనియాడదగినవి. ఫ్రండ్స్ సొసైటీ యొక్క ప్యూపుల్ (విద్యార్థి - సుందరమ్) నన్ను అడిగిన ప్రశ్నలు - అతనికి దయతో ఇచ్చిన సమాచారము - మాస్టరుగారు దయతో ఇచ్చు దివ్యమైన సూచనలు - ఫ్రండ్స్ సొసైటీలో ప్రవేశించిన మీడియమ్స్ గా నియమింప బడినవారు నమ్మకముతో సాధన చేయుట వలన పేరుకు మాత్రమే గల కర్మ సిద్ధాంత ఏలుబడిని తప్పిఇంచుకొని, ఆ సాధన ఫలితమును ఉపశమనమును పొందగలుగుదురు.

**2/95/1 :** మాస్టరుగారి సమాచారము, దాని కారణము, దాని సామర్థ్యము, వారి నిర్మాణ సూత్రముల సాధనా ఉపయోగములను అనుసరించుటకు వారి సతీమణిని ఎన్నుకొనుట జరిగినది. ఎందువలన నంటే మీరు ఎవరో ఏమిటో తెలియకుండా ఎలాంటి సమాచారము ఇవ్వకుండా డాక్టర్ అనిబిసెంట్ మిమ్ములను మీ శ్రీమతి ద్వారా ఉత్సాహ పరచుచున్నది. ఏది ఏ మైనప్పటికీ మీకు సూచనలను, ఈ విషయములను డాక్టర్ అనిబిసెంట్ కడవరకు మీ భార్యద్వారా సమాచారమును ఇచ్చును.

Pupil Teacher

Frineds society

(మేడమ్ బ్లెవెట్స్కీ యే మదర్ వెంకమ్మ గా జన్మించిరని చెప్పుట జరిగినది. కానీ ఇక్కడ యం.టి.ఎ.గారు మదర్ ద్వారా డాక్టర్ అనిబిసెంట్

మాస్టరుగారికి ఈ విషయములను అందించుటకు ఉత్సాహముగ నున్నదని చెప్పినారు. మదర్ వెంకమ్మగారు మేడమ్ బ్లావట్స్కీయే కదా. మేడమ్ బ్లావట్స్కీ (మదర్) కు తెలియని విషయములు డాక్టరు అనిబిసెంట్ కు తెలుసుననియా? ఇందులోని రహస్యము ఏమిటి. దీనిని నాకు తెలిసినంత వరకు విశ్లేషించెదను.

ఒక వ్యక్తి తను జీవించి ఉన్న కాలములో గ్రహించిన విశ్వవిషయ జ్ఞానము వలన అతని ఆత్మ అంశలకు తనచుట్టూతాను తిరుగు వేగము పెరుగును. అందువలన అంతర్ స్థితులను చొచ్చుకొని వెళ్ళగల తనము పెంపొందును. అంతియే కానీ తను ఈ జన్మలో సంపాయించిన జ్ఞానము తనతో రాదు.

మానవుని అత్యున్నత అదృశ్య స్థితి నుండి స్థూలము వరకు గల అవస్థలన్నీ జ్ఞానముచే అనుసంధింపబడి ఉంటవి.

స్థూలముగ ఉన్న వారే వారి సూక్ష్మమే ఇతరులలోని అంతర్‌జ్ఞానమును ఉత్తేజపరచి అందించ గలదు.

డాక్టర్ అనిబిసెంట్ 1847 నుండి 1933 వరకు జీవించి ఉన్నారు. ఆమె 1908లో థియొసాఫికల్ సొసైటీకి మేడమ్ బ్లావెట్స్కీ తరువాత ప్రసిడెంట్ గా ఉన్నారు. ఆమె ప్రకారము

డాక్టర్ అనిబిసెంట్ జీవించి ఉన్నప్పుడే తన అంతర్ అవస్థలలో ఒక దాని ద్వారా ఇంకొకరికి ఆ స్థితి కలిగి ఉన్న జ్ఞానమును అందించు అవకాశము కలదని తెలియు చున్నది. అయితే ఈ విషయము అనిబిసెంట్ స్థూలమునకు తెలియక పోవచ్చు. మాస్టరుగారి శ్రీమతి గత జన్మలో మేడమ్ బ్లావెట్స్కీ అయినను ఆమె థియొసాఫికల్ సొసైటీ లో బ్లావెట్స్కీ గా ఉన్నప్పుడు గ్రహించిన విషయములు అక్కరకు రావటము లేదనియు, స్థూల ప్రపంచములో సంపాదించిన జ్ఞానము ఆ శరీరము పోగానే ఆ సిస్టమ్ వదలివేయుననియు, కేవలము దానివలన పొందిన చైతన్య వేగము మాత్రమే ఆ సిస్టమ్ లోని ఆత్మ పొంది ఉండుననియు తెలియుచున్నది.)

మిగతా . . . . . రాబోవు సంచికలో



## ఒంగోలు మాస్టరుగారి మహాపరనిర్వాణ-సమావేశము ఒంగోలులో వారి నివాస స్థలములో

మార్చి11 ఒంగోలు మాస్టరుగారు (యం.యన్.) శరీరమును వదలి పరమపదించిన రోజు. ప్రతి సంవత్సరము ఒంగోలు లో మార్చి 11న ఒంగోలు మాస్టరుగారి మహాపరనిర్వాణ దినమును ఒక సమావేశ దినముగ చేసుకొనుట శ్రీ దామరాజు వెంకట హనుమంతరావు వరంగల్, వారు గత కొన్ని సంవత్సరములుగ చేసుకొనుట అలవాటు చేసినారు.

ఈ విధానమును శ్రీ శ్రీరాం శ్రీనివాసుగారు ఆయన మిత్రులు శ్రీవై.యన్.యన్.చౌదరి (నాగార్జునసాగర్), మరి కొంతమంది ఒంగోలు సాధకులు కలిసి కొనసాగించవలెనెనను సంకల్పముతో ఈ సంవత్సరము మార్చి10, 11, తేదీలలో ఏర్పాటు చేయుట జరిగింది. ఈ సమావేశము ఒంగోలు మాస్టరుగారు నివాసమున్న స్తలములో నిర్మించిఉన్న కల్యాణమండపమునందు ఏర్పాటు చేసినారు.ఈ సమావేశమునకు వివిధ కేంద్రముల వారిని ఆహ్వానించిరి. వారిలో పిడుగురాళ్ళ నుండి శ్రీ నారాయయణమూర్తి, హైదరాబాద్ నుండి శ్రీ వేటూరి భ్రాకరశాస్త్రిగారి కుమార్తె సుజాత గారు, కాకాని నుండి కె.సుబ్బారావుగారు, బెంగుళురు నుండి శ్రీ జయకుమార్ గారు, విజయవాడ నుండి శ్రీ పురుషోత్తంగారు, గుంటూరు నుండి విశ్వనాధంగారు, శివప్రసాదు గారు, ఇంకనూ మరి కొన్ని సెంటర్లనుండి కూడా హజరయినారు. మొత్తము 120 మంది సాధక మిత్రులు పాల్గొని సమావేశమును దిగ్విజయముగ సాగునట్లు చేసిరి. 10వ తేదీన ధనిష్ఠ నక్షత్ర నామమును, మరి ఇతర కోర్సులను చేసిరి.

పిడుగురాళ్ళ యోగా స్కూలులో యం.యన్ గారు ప్రవేశ పెట్టిన విధానమును అనుసరించుచూ ఈ రెండు రోజులు శ్రీ నారాయణమూర్తిగారు యోగ కోర్సులను చేయించుట జరిగినది. యం.యన్.గారు ప్రవేశపెట్టిన విధానములను సందర్భానుసారముగ వివరించుట జరిగినది.

శ్రీమతి సుజాత గారు మాట్లాడుతూ వారి తండ్రిగారయిన వేటూరి ప్రభాకర శాస్త్రి గారి ట్రీట్‌మెంట్ విధానములను వారి దయగల కరుణ

చేసిన అద్భుతములను వివరించిరి. శ్రీ పురుషోత్తంగారు మాట్లాడుతూ యోగ సాధన వలన ప్రతి సాధకుడు ఉన్నత స్థితికి చేరుననియు, ప్రతి సాధకునికి జన్మతః వచ్చిన రాగ ద్వేషములు, కోప తాపములు తగ్గి ప్రతి వారిని ప్రేమించు స్థితి కలుగుననియు, ఈ సాధనవలన ప్రతిసాధకుడు ఆనందమయస్థితిని అనుభవపూర్వకముగ పొందు అవకాశముకలదనియు చెప్పిరి.

శ్రీ పి.వి.యన్. శివప్రసాదు( గుంటూరు), వారు మాట్లాడుతూ తనకు పరిపూర్ణత్వము ఈ మధ్యనే సిద్ధించినదని తనలోని ఇన్నర్ వాయిన్ చెప్పుచున్నదనియు, తను తన ఇన్నర్‌వాయిన్ చెప్పినట్లుగ అది ఏకోర్సు నామములు చేయమని చెప్పిన వాటినే చేసితిననియు, తను ఇప్పటికి చాల సార్లు మృత్యువాత బడి కాపాడబడితినని చెప్పిరి.

శ్రీ విశ్వనాధంగారు చాల సుదీర్ఘ ఉపన్యాసమును చేసిరి. సాధకులకు అవసరమయిన సూచనలను వారు ఇచ్చిరి. వారు మాట్లాడుతూ పరబ్రహ్మము ఏర్పాటు చేసిన జీవ కోటియందు ఇప్పటికే శాశ్వత అణువులు ఉన్నవనియు, ప్రస్తుతము అవి ఒక ప్రత్యేకమైన చేప జాతి యందు కలవని శాస్త్రజ్ఞులు కనుగొనిరనియు, అవి ప్రతి జీవి యందు ఇంకనూ ఘనీభవించని స్థితిలో ఉంటవనియు వాటిని వెలికితెచ్చుటకే ఈ యోగము వచ్చినదనియు, వాటిమూలమున మానవులు శాశ్వతత్వమును పొంద వీలు కలదనియు వివరించిరి.

చివరగా శ్రీ శ్రీరాం శ్రీనివాసరావుగారు విచ్చేసిన సాధకమిత్రులకు కృతజ్ఞతలు తెలియజేయుచూ, ఒంగోలు ప్రాంతములో మన యోగము చేసుకొను సాధకులు చాల మంది కలరనియు, వారినందరిని ఒకచోటికి చేర్చి ఒంగోలులో అన్ని కేంద్రముల మాదిరిగా నిత్యము కలిసి యోగము చేసుకొను ఏర్పాటు చేయవలయునను సత్సంకల్పముతో ఈ సమావేశమును ఏర్పాటు చేయుట జరిగినదని చెప్పిరి.



## మనయోగము- పారిభాషక పద వివరణ

# ఫోర్స్ - కారణము

. . . . గత సంచిక తరువాయి

కాన్షస్‌నెస్ : కాన్షస్‌నెస్ అనేది ఒక అస్థిత్వము తన బాహ్య స్థితులను గమనించుటకు ఉపయోగ పడునది. ఇది ఒక ఇండివిడ్యువల్ అంతరాంతరమున ఉండేది. ఇది ఒక ఎరుక, చైతన్యము, అనుభవమును తీసుకొనగలిగినది, జాగరూకమైనది, స్వయంకృతమైనది.

పరబ్రహ్మ అవరణలో మొదటగా ఏర్పడ్డ చలనము ఒక ఆవరణను ఏర్పాటు చేసుకున్నది. ఆ ఆవరణలోని చలనమునకు గ్రాహ్యస్థితి ఉన్నది. చలనము వలన జ్ఞానము (గ్రాహ్యస్థితి =కాన్షస్) ఏర్పడ్డది. ఇది పరబ్రహ్మము యొక్క లక్షణమే. ఈ జ్ఞానము యొక్క లక్షణములను చూద్దాము.

జ్ఞానము ఏర్పడినతరువాత ఆవరణ ఏర్పడినదా? ఆవరణ ఏర్పడిన తరువాత జ్ఞానము వచ్చినదా అనే ప్రశ్న ముందుగా మనకు అర్థము కావలయును. పరబ్రహ్మమునకు ఉన్న లక్షణము పూర్ణ మైన (నిండైన) ఆవరణ. ఆ ఆవరణ లో ఆయన సర్వజ్ఞుడు. ఈ సర్వజ్ఞత్వము నుండి మొదట వెలువడిన స్థితి ని మాస్టరుగారు బిగిన్ (మొదలు) అనిరి. ఆయన ఆది మధ్యాంతరములు లేనివాడు కావున ఆయనకు ఎలాంటి మొదలు లేదు. ఈ బిగిన్ తో మొదలయినది ఇండివిడ్యువలే కానీ ఆయన కాదు. ఈ ఇండివిడ్యువల్ బిగిన్ కు ఆయన (పరబ్రహ్మము) ముఖ్య లక్షణము అయిన జ్ఞానము బిగిన్ తోనే వచ్చినది. ఈ జ్ఞానము లేక చలనము మొదలు నుండే బోర్డర్సు ఏర్పాటు చేయు లక్షణము ఉండుట వలన పరిధికి చేరినది. అక్కడ మొదలయిన "తను ఎవరు, ఎందుకు ఇక్కడ ఉన్నాను తన గమ్యము ఏమిటి అనే జిజ్ఞాస తో తన మొదలు వైపు తన జ్ఞాన దృష్టిని ప్రసరింపచేయుట వలన కేంద్రమున తన తనము ఉండుట మెదలయినది. ఇది ఎట్లు సంభవము ఐనది అనిన మనము మన థాట్ పవరుతో ఇంకొకరి మనస్సు

నందు మన ఆలోచనలను ప్రకోపింప చేసినట్లుగ, తను పరిధి యందు ఉంటూనే తన తనమును కేంద్రమున ఉండునట్లు చేయుట జరిగినది. తన తనము కేంద్రమున ఉండుట మొదలయి క్రమముగ అక్కడ సాంద్రీకృతము అయినది. అక్కడి సాంద్రీకృత స్థితి యొక్క జ్ఞానము పెరిగి పెరిగి పరిధి లోని అస్థిత్వము యొక్క కించిదత్వముపై పెత్తనము చేయు స్థాయి ఏర్పడినది. పదార్ధ పరముగ కేంద్రమున సూక్ష్మ తరము పరిధిన స్థూల తనము ఉండి సూక్ష్మముచేత స్థూలము నడుపబడుట జరిగినది.

అత్యున్నత విదేహా దైవీయ జ్ఞానమును ఆధ్యాత్మిక పరిభాషలో "తుర్యజ్ఞానము'' అంటారు. దీనిని మన పద్ధతిలో ఇండివిడ్యువల్ కాన్షస్‌నెస్ అనవచ్చును. ఇది కాస్మిక్ లెవెల్ కంటే ఉన్నత దశ. లేక స్పెసిఫిక్ ప్యూర్ యొక్క కాన్షస్ అంటారు. ఒక మానవుని యొక్క దైవీయ అస్థిత్వము (one's spiritual being) అనేది కాస్మిక్ లెవెల్ కంటే భిన్నమైనది. దానికి అదే పరబ్రహ్మ ప్రేరణ తో ఒక ఉత్సాహ ప్రేరణమే. దానికదే ఒక యాక్టివిటీ. అది తన లోని దైవీయ దివ్యత్వము. అది తన క్రింది స్థాయిలకు తనదైన నిత్యత్వ ప్రాణ ప్రవాహమును అందించు స్థితి. అది తనదైన నిత్యత్వమును తన క్రింది స్థాయిలకు వేగవంతముగ (వయొలెంట్) పంపినను స్థాయి స్థితి బేధముల వలన స్థూలమును చేరుసరికి దుర్బలమైన గ్రాహ్యస్థితిగా కన్పట్టుచున్నది. వేగమును బలహీనము చేయు బోర్డర్సును తొలగించుకొనుచూ పోయిన దానియొక్క సామర్ధ్యమును మనము అనుభవమునకు తెచ్చుకొన వీలగును. ఈ అంతర్ జ్ఞానము ఇచ్చు సూచనలు "ఇన్నర్ వాయిస్'' గా స్థూల జ్ఞానమునకు చేరు అవకాశమును మనము బోర్డర్సును తొలగించుకొనుట ద్వారా అనుభవమునకు తెచ్చుకొను వీలున్నది. మన ఇండివిడ్యువల్ యొక్క మొట్టమొదటి స్పిరిచ్యువల్ మొనాడ్ నుండియే ఈ ఇన్నర్ వాయిస్ వచ్చును. ఇది ఎన్నో బోర్డర్సును, ఆవరణలను తొలచుకొని వచ్చుట వలన మలినబడి మధ్యంతర మాంగీ అంశల ప్రమేయముల వలన అ ఇన్నర్ వాయిస్ ఉన్నదున్నట్లుగ మనము గ్రహించు స్థాయికి చేరుట లేదు. ఈ ఆవరణలను మనము మన ఆధ్యాత్మిక వ్యవసాయము ద్వారా పలుచన చేయుట కుదురును. అప్పుడు మన



స్పిరిచ్యువల్ మొనాడ్ తన సిస్టమ్ ను తనదైన విధముగ పరిపాలించుచూ తన వేగవంత ప్రక్షాళనను అమలు జరుప వీలు పడదు.

మనలోని దివ్య అంతర్జ్ఞానము మనము మోనపోని విధముగ మనలను గైడ్ చేయవలయుననిన మనలోని యూనివర్సల్ దైవీయ స్థాయిలలో నిరాటంకముగ ప్రవహించవలయును. అప్పుడే మన దివ్యత్వము పరి పూర్ణముగ వ్యక్త స్థాయికి చేరును. అంతర్జ్ఞానము నిరాటంకముగ ప్రవహించనంత వరకు అది మనకు ఒక ఇంట్యూషన్ అప్పుడప్పుడు వచ్చు అంతర్జ్ఞానముగనో ఒక క్షణమున వచ్చు స్ఫానముగనో మాత్రమే ఉండును. ఈ అంతరావరణలు పలుచబడినకొద్దీ ఒక క్షణమున వచ్చు జ్ఞానముగ కాక ఒక జ్ఞాన ప్రవాహముగ వచ్చి మనిషి వివేకి యగును.

మనకు అంతర్ జ్ఞానము (అగోచర జ్ఞానము), బాహ్య జ్ఞానము (గోచరజ్ఞానము) అని జ్ఞానము రెండు విధములు. సాధరణముగ ఈ రెండూ కూడా ఒకటే. అంశ యొక్క చలనము వలన అంశకు ఉన్నదే జ్ఞానము. ఈ అంశ మెమొరాండమును తాకుచూ ఉన్నచో పరిధి లో ప్రయాణించినందువల్ల దానికి గల గ్రాహ్య స్థితిని కాన్షస్‌నెస్ అంటాము. అట్లు గాక స్పిరిచ్యువల్ మొనాడ్ నుండి రేడియేట్ అగుచు అనేక ఆవరణలను దాటుచూ వచ్చు జ్ఞానమును కాన్షస్ (అంతర్ జ్ఞానము) అంటాము. పైన మనము చెప్పుకున్నదంతా అంతర్ జ్ఞానము గురించి. ఇవి రెండూ ఒక ఇండివిడ్యువల్ కు సంబంధించినవి. ఇది కాక యూనివర్సల్ కాన్షస్‌నెస్ ఒకటి ఉన్నది. అది యూనివర్సులోని అన్ని లెవెల్స్ నందు ప్రవహించి అన్ని లెవెల్స్ లోని అస్థిత్వములను తన ఆధిపత్యమున క్రమ వికాసము పొందునట్లుగ చేయును. ఇదియే జీవకోటిని నడిపించునది. ప్రతి ఇండివిడ్యువల్‌కు బాహ్యజ్ఞానమును అందించి ఒకరి నొకరిని అనుసంధాన పరచి ఒక త్రాటిపై నడిపించునది ఇదియే.

అంతర్ జ్ఞానము శరీర పరిధిని దాటి ప్రయాణించిన అది కాన్షస్‌నెస్ అగును. ఆ ప్రకాశము శరీర ఆవరణ యొక్క కేంద్రము వైపు మళ్ళించిన అది అంతర్జ్ఞానమును గ్రహించును. జ్ఞానము ఎప్పుడు శరీర ఆవరణ దాటి బయటకు రాదో అప్పుడు దానిని సమాధి అంటారు. ఈ విధముగ

లోపల లోపలకు కుంచించుకొనుట వలన జాగ్రదావస్థను దాటి స్వప్నావస్థను, సుషుప్తి అవస్థను ఆ తరువాత తురీయావస్థను క్రమముగ చేరును. అవధులను తొలగించిన స్థూల జాగ్రదావస్థ యందే అంతర్ముఖమైన అంతర్జ్ఞానమును అందుకొనవచ్చును.

ఈ కాన్షస్‌నెస్ అనేది తను గ్రహించిన విషయములను రాశులు రాశులుగా కూడ బెట్టుకొనుట లేక సంచిత పరచుకొనుట అవసరమైనప్పుడు వాటిని తన నుండి బాహ్య స్థితికి తెచ్చుట జరుగును. ఈ కాన్షస్‌నెస్ థాట్, విల్, ఫీలింగ్, మెమరీ, స్పర్శ ద్వారా కలుగు ఎరుక, భ్రమ, భ్రాంతి, కల్పనా శక్తుల ద్వారా గ్రహించిన వాటిని సంచిత పరచుట, మరల వాటిని వెలికి తెచ్చుట, తర్కించుట మొదలగు క్రియలను చేయును.

ఈ కాన్షస్‌నెస్‌ను దేనిమీదకు మళ్ళించిన దానిని గ్రహించును. ఈ కాన్షస్‌నెస్ ఇది ఫోకస్ కాబడిన చోటునుండి వెనుదిరిగి మరల దాని స్థానమునకు వచ్చి ఆ గ్రహించిన దానిని స్టోర్ చేయును. ఈ కాన్షస్‌నెస్ దూర ప్రాంతముల నున్న ఇంకొక కాన్షస్‌నెస్ పైన తన ప్రభావమును చూపి తను ఒక వాహకముగ పనిచేసి, థాట్, విల్, ఫీలింగ్, మెమరీ, స్పర్శ ద్వారా కలుగు ఎరుక, భ్రమ, భ్రాంతి,కల్పనా శక్తులను ఆకాన్షస్‌నెస్ కు ఆయా ప్రేరణలను అందించి తన స్వస్థానమునకు చేరును. గ్రహీత స్థానమున ఉన్న కాన్షస్‌నెస్ తను పొందిన ప్రేరణల ద్వారా అనుకంపించును.

లైఫ్ ఈథర్ అనేది కాన్షస్‌నెస్ ను కేరీ చేయును(మోయును). అనగా కాన్షస్‌నెస్ కు అంతరముగ లైఫ్ ఈథర్ ఉన్నది. కొన్ని లక్షణములతో కూడిన కాన్షస్‌నెస్, కోరిక, ఇచ్ఛ, దయ, ద్వేషము, థాట్ మొదలయిన విధములుగా ఉంటుంది. ఈ లైఫ్ ఈథర్ సహాయంతో కాన్షస్‌నెస్ ప్రక్కప్రక్క ప్లేన్స్‌లో ఒకేసారి తన గ్రాహ్యస్థితిని ఉంచగలదు.

మిగతా . . . . . రాబోవు సంచికలో



# పరిప్రశ్నలు

## డిసెంబర్ 2012 కాన్ఫరెన్స్ విశేషాలు

. . . . గతసంచిక తరువాయి

అనుకరణ మంచిదా? అనుసరణ మంచిదా?

అనుకరణ, అనుసరణ అనేవి రెండూ అతి దగ్గర అర్థము వచ్చే పర్యాయపదములు. ఇవి రెండూ అభివృద్ధి కారణములే. అనుకరణ అనగా ఒకరిని చూచి వారు ఏవిధముగ ఒక పనిని చేస్తున్నారో మనము కూడా అదే పనిని ఆవిధంగా చేయుట. అది చెడు గానీ మంచి గానీ ఇతరులు చేసినట్లుగ చేయుట. అనుసరణ అనే పదము ఒక ఉన్నత వ్యక్తి చేసిన పనిని వారు చేసినట్లుగ చేసి వారి మాదిరిగ ఉన్నత స్థితిని పొందిన దానిని అనుసరించుట అని అంటాము.

ఒకరు చేయు పనిని అనుకరించుచూ దానిని ఉన్నతీకరించుట వలననే ఆ పని లేక ఆ విషయము మెరుగు పెట్టబడును. ఉదాహరణకు ఒకరు అతని ప్రతిభతో ఒక మిషనును నూతనముగ తయారు చేశారు. అంతకు ముందు అట్లాంటిది లేదు. రెండవ అతను ఆ మిషనును మొదటి వాని విధానమును అనుకరించి మరల తయారు చేయుచూ అతని ప్రతిభనుకూడా ఆ విధానములో జోడించి మొదటి దాని కన్న గొప్పదిగ తయారు చేశారు. ఈ విధమయిన అనేక ప్రయత్నములలో మొదటి మిషను మహోన్నతమైనదిగా తయారగును అనుట అతిశయోక్తి కాదు. కానీ అనుకరించకుండా మొదటివానిలాగానే ప్రతివాడు తను కనుగొన్నదానిని తనే ఉన్నతీకరించవలయునన్న అది కొన్ని కోణములలోనే ఉన్నతీకరింపబడును కానీ అందరి ప్రతిభ వలన ఉన్నత పరచబడినదాని మాదిరిగా అది ఉండదు.

ఇలాంటి విషయములను అద్యాత్మిక పరముగ చూచినను ఒక సాధకుడు ఏవిధముగ తను ఉన్నతుడయినది ఇతరులకు తెలిపిన ఆ విధానమును అనుసరించిన ఇతరులు కూడా అదేవిధముగ ఆధ్యాత్మిక

ఉన్నతిని పొందగలరు.

ఆధ్యాత్మికముగ పైరెండు విషయములను పరిశీలించుదాము. అనుకరణ బాహ్య విషయము నకు సంబంధించినది. అనుసరణ అంతఃకరణకు సంబంధించినది. మనము అనుకరించదగిన విషయములు సాధన సమయమున సాధకుల ఆసీన విధానమును అనుకరించుట మంచి పద్ధతే. సాధకుల పంక్చ్యుయాలిటీ, సాధకుల వినయ విధేయతలు సాధకుల సిన్సియారిటీ, వారు తోటి సాధకులపట్ల చూపు ఆదరాభిమానములు, ఆధ్యాత్మిక విషయములలో వారు కనబరచు శ్రద్ధ ఇలాంటి వాటిని గమనించి అలవరచుకొనవచ్చును. ఇది అనుకరణ క్రిందికి రాదు. ఇది అనుసరణయే. అంతియేగాని మాగురువుగారు సిగరెట్లు త్రాగుతారు కాబట్టి నేనుకూడా సిగరెట్లు త్రాగాలి అని సిగరెట్లు త్రాగుట అలవాటు చేసుకొనుట, సిగరెట్లు త్రాగే విధానాన్ని అనుకరించుట మంచి పద్ధతి కాదు.

ఒకసారి శంకరాచార్యుల వారు తోటి శిష్యులతో కలిసి ప్రయాణించు చుండగా దప్పిక తీర్చుకొనుట కొరకు మద్యమును త్రాగవలసి వచ్చినది. కానీ వారు చేసిన పనిని వారి శిష్యులు అనుకరించే వీలు ఉన్నదని గమనించి ఒకచోట సీసము కరిగించు చుండగా అక్కడ కరిగి ఉన్న సీసమును గడగడ త్రాగిరి. శిష్యులు మద్యము త్రాగుటను అనుకరించిన వారు సీసమును కూడ త్రాగవలయును అని చెప్పక చెప్పినట్లు అయినది. మద్యం త్రాగడాన్ని అనుసరించేవాళ్ళకు సీసంకూడా త్రాగడాన్ని అనుసరించండి అని చెప్పినట్లయింది. చెడ్డ పనిని గొప్పవారు చేసినను అనుకరించుటగాని అనుసరించుటగాని మంచిది కాదు.

మాగురువుగారు ఏ విధముగ మాట్లాడుచున్నారొ అదేవిధముగ మాట్లాడాలి అని అనుకరించుట, గురువుగారు నడిచినట్లే నడచుట, మంచి పద్ధతులు కావు. గురువుగారు ప్రాక్టీసు నామములను ఏవిధముగ చదువుచున్నారో ఆ విధముగ చదువుట అనుకరణ క్రిందికి రాదు, ఆ విధానమును అలవరచుకొనుట అనుసరణీయమే. గురువుగారు ఎన్నిగంటలు ప్రాక్టీసు



చేసుకునేవారు అనే విషయమును గమనించి అదే విధముగ ప్రతి రోజా అన్ని గంటలు సాధన చేయుటకు ప్రయత్నము చేయుట అనేది అనుసరణీయమే. ఆచరణ యోగ్యము కానివానిని అనుసరించుట ప్రమాదకరము. గురు స్థానమున ఉన్నవారు కూడా తగు జాగ్రత్త వహించి వారి జీవన విధానమును వారి అనుయాయులు అనుసరించ తగ్గట్లుగ ఉంచుకొనుట వారికి తప్పనిసరి.

మనము మనయొక్క విశ్లేషణతోటి, విచక్షణతోటి, ఏది మంచిది అని గమనించి నడచుకొనవలసి ఉంటుంది. అంతే కాని గురువుగారిని అనుసరించుట మంచిది అని మన శరీరానికి పడని వాటిని అనుసరించి ఇబ్బందులు కొని తెచ్చుకొనరాదు. మన గురించి మనము ఆలోచించుకొని మాత్రమే అనుసరించాలి. గురువుగారు రోజా చన్నీరు స్నానం చేస్తారు. వారిని అనుకరించి శిష్యులు కూడా చన్నీళ్ళ స్నానము చేయు విధానమును అనుసరించుట అవసరమా? అక్కరలేదా అనే విషయమును మన శారీరక పరిస్థితి బట్టి చేయవలయును కానీ అసలు ఈ విషయము అనుసరించవలసిన అవసరము ఉన్నదా లేదా అనేది కూడా విచారించవలసి ఉన్నది. ఇది అధ్యాత్మిక విషయము కాదు అ నే విజ్ఞత కూడ అవసరము. అనుసరణ కానీ అనుకరణ కానీ వాళ్ళు వాళ్ళకు తగ్గట్టుగా అవసరమైనటువంటి సాధన ప్రక్రియనే చేయాలి కాని అవతలి వాడు చేశాడు అని మాత్రం చేయకూడదు. అంటే విశ్లేషణ చేసుకొని మనకు అవసరమైన విధంగా లేక తగిన విధంగా మాత్రమే చేయాలి.

చంద్రగిరి రాఘవయ్యగారి ఇంట్లో మానాన్న గారు అద్దెకు ఉండేవారు. ఒకసారి పంతులుగారు చంద్రగిరి రాఘవయ్యగారికి ఆ భార్యా భర్తలు చేసుకోవటానికి ఒక నామము ఇచ్చారు. మానాన్నగారు ఆ విషయమును గమనించి వారు చేసుకునేటప్పుడు తలుపు వద్ద పొంచి విని ఆనామమును మా నాన్న అమ్మ కలిసి చేసుకున్నారుట. అది వికటించి వాళ్ళు తట్టుకోలేనంత శారీరక బాధ వచ్చింది. అప్పుడు వారు మాస్టరుగారి వద్దకు వెళ్ళి జరిగిన సంగతి చెప్పుకొని ఉపశమనమునకు వారు చెప్పిన విధానమును చేయవలసి వచ్చినది. అప్పుడు

మాస్టరుగారు ఎవరికి అవసరమైనవి వారికి చెప్పుట జరుగుతుంది. ఒకళ్ళను చూసి ఇంకొకరు అసూయ పడనవసరము లేదని చెప్పుట జరిగినది. ఈవిధమైన అనుసరణ పనికిరాదు. నాకవసరముంటే నాగురువు నాచేత వాటిని చేయించుతారు అని అనుకోవాలి గాని ఇతరులకు చెప్పిన వాటిని నాకెందుకు చెప్పరు, వారిని మాత్రమే డెవలప్ చేస్తున్నారు, నన్ను పట్టించుకోవటం లేదు గురువుగారు అని అనుకొనవలసిన పని లేదు. మనం చెప్పింది చేస్తే చాలు. అందుకే పిడుగురాళ్ళ లో ఒక మాట అప్పుడప్పుడు అనుకుంటూ వుంటాము. "చెప్పింది చేయండి - చెప్పినంతవరకు చెయ్యండి - అంతకు మించి చెయ్యవద్దు - తక్కువ చెయ్యద్దు." చెప్పింది చెయ్యకుండా వుండటానికి వీలు లేదు. చెప్పింది చెయ్యాల్సిందే ఇది ఒక రూల్. ఒక సాధకుడు నం॥వన్ చేస్తున్నాడు. అతనికి కొంత వేగముతో చేయమని ఇచ్చుట జరిగింది. అతనికి త్వరగా పూర్తి చేయాలి అనే అలోచన వచ్చి తనంత తనే వేగమును పెంచుట జరిగినది. ఒకటి రెండు రోజుల తరువాత అసలు చేయుటకే వీలు కాలేదు. మరల మొదలు పెడితే మరల ఆగి పొయింది. అప్పుడు గురువును విచారించగా విషయమును గ్రహించి వేగమును మరల క్రితపు స్థాయితో చేయమనగా అప్పుడు అది మామూలుగా సాగింది. మన సొంతంగా సాధనను చేయుట వలన కొన్ని ఇబ్బందులు వచ్చును వాటి మూలములను మనము గ్రహించలేము. అందువలననే మనకు గైడ్ అవసరము. గైడ్ , గైడ్ చేస్తాడు కానీ అంతకంటే ఏమీ చేయడు. వాళ్ళు చేసుకోవటానికి అవసరమైన సలహాలు ఇవ్వటం జరుగుతుంది. అందులో ఎటువంటి స్వార్ధం ఉండటానికి వీలు లేదు. ఎవరు చేసుకుంటే వాళ్ళకే డెవలప్మెంటు ఉంటుంది కాబట్టి గైడ్ వాళ్ళ కు కావలసింది వాళ్ళ కు అవసరమైన విధంగా సలహాలు ఇవ్వటం జరుగుతుంది అనేటటువంటి ఫండమెంటల్ రూల్ ను మనము మరచి పోకూడదు.

ఎవ్వరినీ అనుకరించ వద్దు, అనుసరించనూ వద్దు. తనదైన విధానమును అనుకరణ, అనుసరణలతో విజ్ఞతతో అలవాటు చేసుకోవాలి.

మిగతా . . . . .రాబోవు సంచికలో



# గ్రంధ పరిచయము - త్రివేణి

ఈ గ్రంధ పరిచయం చేయడం నిజంగా ఒక మహద్భాగ్యంగా భావిస్తాను, ఎందుకంటే ఈ గ్రంధ రచయిత శ్రీ కొత్తరామకొటయ్యగారు (తాతగారు) చాలామందికి పరిచయం. వీరితో నాకూ కొద్దికాలం పరిచయభాగ్యం కలిగింది. నేను దాచేపల్లిలో పనిచేస్తున్నప్పుడు వీరిని మాకు మా కళాశాల తెలుగు లెక్చరర్ మల్లాది పున్నయ్య శాస్త్రి గారు E.K గారి శిష్యులలో ప్రధములు, తాతగారిని తీసుకొని వచ్చారు. వారితో దాచేపల్లి, గురజాల, మంగళగిరి, గుంటూరు వెళ్ళటం జరిగింది. వీరు ఆద్యంతం తమ గురువుగారు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి మార్గంలో పయనించిన వ్యక్తి. ఎక్కువగా ట్రీట్మెంట్ లైన్ లో ఎంతో మందికి భౌతిక మానసిక వ్యాధులను కుదిర్చారు. వీరు రచించిన అన్ని రచనలలో ఈ "త్రివేణి" నిజంగా త్రివేణి సంగమంగా ఆద్యంతము సాగుతుంది.

రచన: శ్రీ కొత్తరామకోటయ్య

పేరు: త్రివేణి ( M.N. , C.V.V. , V.P.S ) అను ముగ్గురి గురించి

ప్రధమ ముద్రణ: 13-12-1212

పబ్లిషింగ్ : ప్రభాకర మిత్ర మండలి. చినకాకాని - 522503
గుంటూరు జిల్లా, ఆంధ్రద్రేశ్

106 పేజీల పుస్తకము. కవరు పేజీలో మాస్టరుగారి చిత్రము వెనుక పేజీలో శ్రీ కొత్తరామకోటయ్య గారి చిత్తరువుతో పాటు వారిగురించి కొన్ని వాక్యములు.

విషయసూచిక: ఇందు 24 భాగములు కలవు.

వెల: 60 రూపాయలు.

ఈ గ్రంధము 1966 - 1969 ల మధ్య కాలములో రచింపబడినది.

1. జ్ఞాన వటము : 1 నుండి 3 వరకు

ఇందు శంకర భగవత్పాదుల వారి శ్లోకం తో మొదలవుతుంది. వట (మఱ్ఱి) వృక్షం గురించి చెప్పటం జరుగుతుంది.

"వృద్ధాః శిష్యాః గురుర్యువా'' శిష్యుడనగా తెలిసికొన గోరు వాడు, గురువనగా తెలువువాడు.

"వృద్ధస్య జరసా వినా'' గురువులందరు జర లేని గురువులు. ఇతరులందరు జారా వృద్ధులు.

2. దివ్య కిరణములు: మాస్టరుగారి గురించి వారి 'న్యూడైరెక్ట్ లైను గురించి వివరించిరి.

కోర్సులను చేయనక్కరలేదను విషయమును గురించి వ్రాసిరి.

3. కుంభకోణ యాత్రలో వారు వారి మిత్రులు కుంభకోణము వెళ్ళేటప్పుడు వారికి గల అనుభవములను వర్ణనలతో వద్యములతో మనమంతా కుంభకోణము వెళ్ళి వచ్చిన అనుభూతి కలుగునట్లుగ వ్రాసిరి.

4. యోగము - మదరు : ఈ భాగములో మదరు గురించి, వారు ట్రాన్సు మీడియమ్ గా ఉన్న విషయములను వ్రాసిరి. రచయిత మాస్టరు, మదరు, చందూ, సుందరం గార్లను నాలుగు బల్బులుగా మూలం మాస్టరుగా వర్ణించిరి.

6. పి.యన్. గారి దంపతులు - శాస్త్రిగారు : శ్రీ ప్రభాకరశాస్త్రిగారు పి.యన్. గారికి ట్రీట్‌మెంట్ ఇవ్వటం గురించి వివరంగా ఉంది.

7. మట్టి : ఇందులో మాస్టరుగారి యోగము వారి ఒక్కరితో మొదలయి మట్టి ఊడలవలె ఏవిధంగా విస్తరించినది వ్రాయబడినది.

ఇందులో వన్ గోల్ అనగా ఒకేఒక లక్ష్యము గల చోటు అని, దీనిని యం.యన్. గారు ఒంగోలు లో ప్రారంభించటము ను చమత్కరించిరి. యం.యన్ గారి జీవిత చరిత్ర విపులంగా వ్రాసారు. యం.యన్. గారి ఇనీషియేషన్ కార్డు కలదు. ముచికుంద మహర్షి చరిత్ర కలదు.

24-4-1922 న సి.వి.వి. గారు లెటరు నెం॥ 587 లో యం.యన్‌య గారికి యం.కోర్సు చేయుటకు అనుమతిని ఇచ్చిరి. ఇందులో "for the new group practice" అని వ్రాయుటను అవసరమైనప్పుడు "యోగ'' ప్రారంభించమని రహస్యముగ అనుమతిని ఇచ్చిఉండవచ్చునని



వెలగపూడి సుబ్బారావుగారి అభిప్రాయము అని 42వ పేజీలో ఉన్నది.

10.అర్ది - ఆర్తి : ఇందులో ఒక ముఖ్య ఘట్టానికి నాంది పలికిన విషయము తెలియ చెప్పుట జరిగినది. ఇంతవరకు "కోర్సులు చేయనక్కరలేదు'' అనే వారు కాస్తా శ్రీ బ్రహ్మాండం కుటుంబరావుగారి ద్వారా శ్రీ యం.యన్ గారు మాస్టరుగారికి చేసిన విజ్ఞప్తి వలన వారి ఆజ్ఞతో 24-12-1928 న సాయంత్రం 6గురు సభ్యులు ఉండగా 7వ సభ్యుని గా శ్రీ బొమ్మరాజు వెంకట సుబ్బయ్యగారిని పిలుచక వచ్చి 7గురుతో ప్రారంభమైనది అదే సత్యయోగ మండలి స్థాపనకు నాందిగ నిలచినది.

12.ఈథరు: ఈథరు గురించి ఇందులో ఇచ్చిన వివరణ బాగుంది.

16. "for the new group practice" ద్వేషము తగ్గి తగ్గి శూన్యస్థితికి వచ్చినప్పుడు అది ప్రేమ అవుతుంది అని వివరించబడినది.

18. అర్చన : ఇందులో దైవాన్ని ఎలా పూజించాలి, మంత్రాలు వల్లెవేయడం కన్నా భక్తితో దైవాన్ని కొలవటం మిన్న అని చెప్పినారు. శ్రీ ప్రభాకరశాస్త్రి గారివాక్యాలను కోట్ చేయుట జరిగింది. 93వ పేజీలో పూర్వ యోగ సాధనల గురించి మన యోగం గురించి ఇచ్చియున్నారు. "పూర్వం ఋషుల ప్రయత్నం వర్టికల్ గాను హారిజాంటల్ గాను ఉండేది కాదు. అనగా మెట్లు మెట్లుగా పెరుగుట లేదు.మనయోగంలో ప్రతి సాధన, ప్రతి అనుభూతి ప్రతియొక్కరిదిగా చేయాలి. ఇది మన ప్రయత్నం.

చివరగా 103వ పేజీలో ఈ యోగం అంతా త్యాగం ఇందులో యం.యన్. గారికి వారి శిష్యులకు జరిగే ప్రశ్న జవాబుగా సాగుతుంది. ఒకసారి(సి.వి.వి.) మీసాలుండరాదు అని, శిష్యులకు సందేహమురాగా శ్రీవారు "యోగానికి మీసాలడ్డు వస్తాయా, యోగానుష్టానం, సాధన, లబ్ధి ఈ మూడు నా అంతర్గతములైన అనుభవ విశేషములు. అవి బహిర్గతములు కావు, లోపలి లోపలి సాధనానుభవములే. అని అనిరి.

పరిచయ కర్త : శ్రీ అక్కిరాజు అచ్యుత రామ శర్మ

# సత్యయోగంలో సత్యవతి

.. . . . గతసంచిక తరువాయి

హనుమాయమ్మగారు అలా చెప్పుకుపోతూ ఉంటే మేముకూడా ఈ యోగంలో ఎప్పుడు చేరుతామా ... మా బావగారి మాదిరి, ఆంజనేయులుగారి మాదిరి, హనుమాయమ్మగారి మాదిరి, ఎప్పుడు ఈ యోగాభ్యాసం చేస్తామా అనుకుంటూ ఉత్సాహ పడసాగింది. మేమూ ఈ యోగం చేస్తాము. ఈ యోగంలో మాకూ స్థానం కల్పించండి అంటూ ప్రాధేయపడింది సత్యవతి. నీ ఉత్సాహం చూస్తుంటే మున్ముందు మంచి సాధకురాలివి కాగలవను నమ్మకం నాకు కల్గుచున్నది. ముందుగా ఈ యోగ ప్రవేశం చేయడానికి మీ ఆయనగారి అనుమతి తీసుకో. ఆ తర్వాత నిన్ను ఒంగోలు తీసుకువెళ్ళి మాగురువుగారికి పరిచయం చేస్తాను. ఆ పైన గురువుగారి ఇష్టం - నీ అదృష్టం అంది ఆమె.

ఆ రోజు రాత్రి డాక్టరుగారికి అన్ని విషయములు చెప్పి తన యోగాభిలాషను వ్యక్తపరచింది సత్యవతి. అన్నీ విన్న డాక్టరుగారు సరే అన్నారు. ఆ మర్నాడు హనుమాయమ్మగారితో సంతోషంగా చెప్పింది సత్యవతిగారు తన భర్త అంగీకారాన్ని. ఆ తర్వాత తన భర్త ఆంజనేయులుగారితో సంప్రదించగా హనుమాయమ్మగారు ఆయన కూడా అంగీకరించి సత్యవతిని వారు వెళ్ళునప్పుడు ఒంగోలు తీసుకువెళ్ళడానికి నిశ్చయించారు. ఆ తర్వాత మాఘశుద్ధ పాడ్యమి నాటి సంధ్యవేళ సత్యవతికి ఒంగోలు మాస్టరుగారు (యం.యన్. గారు) మాస్టరు యోగ ఉపదేశమిచ్చి సత్యయోగ సాధక మండలి సభ్యురాలినిగా చేర్చుకున్నారు (1937). ఆ తర్వాత 1938 లో డాక్టరుగారు (సత్యవతి భర్త), ఆంజనేయులుగారు యిరువురు కలిసి యం.యన్. గారి వద్దకు ఒంగోలు వెళ్ళగా చలపతిరావుగార్కి యం.యన్. గారు తన కెదురుగా వున్న తన శిష్యుడు శ్రీదేశిరాజు రంగారావు గారిచేత మంత్రోపదేశం చేయంచారు  యం.యన్. గారు. ఈ విధాన సత్యవతి దంపతులిరువురు



మాస్టరు యోగ సాధకులై కడు శ్రద్ధాభక్తులతో ఈ రాజయోగ సాధనను ఆంజనేయులు-హనుమాయమ్మగార్ల పర్యవేక్షణలో మంగళగిరిలో చేస్తుండేవారు.

ఉదయం 9 గం॥ ల కల్లా డాక్టరుగారు హాస్పిటలుకు వెళ్ళేవారు. తొమ్మిది గంటలకల్లా ఆంజనేయులుగారు సబ్‌రిజిస్ట్రారు ఆఫీసుకు వెళ్ళేవారు. ఆ తర్వాత ఇంట్లో తానొక్కతే, ప్రక్కఇంట్లో హనుమాయమ్మ గారు ఒక్కతే వుండటం వలన సత్యవతిగారు తన భర్త డాక్టరుగారు హాస్పిటలుకు వెళ్ళిన పిదప ఇంట్లో వంటపని పూర్తిచేసుకొని ప్రక్కన వున్న హనుమాయమ్మగారి ఇంటికి వెళ్ళేది. అక్కడ ఒంగోలు మాస్టరుగారిని గురించి, కుంభకోణం మాస్టరుగారి గురించి అనేక యోగ విషయములు సత్యవతికి హనుమాయమ్మగారు చెప్తూ వుండేది. యోగ విషయాలు, ప్రత్యేకించి యం.యన్. గారి విషయములు చెప్తూ వుంటే పరవశించిపోయి వింటుండేది సత్యవతి. ఆంజనేయులు గారి సలహాపై మాస్టరు సి.వి.వి. గారి ఫోటో కోసం ఒక రూపాయి S.నారాయణయ్యరు, (మద్రాసు) వారికి డాక్టరుగారు మనియార్డరు చేసారు. వెంటనే తిరుగు టపాలో శ్రీరామనవమినాడు మాస్టరు సి.వి.వి. గారి ఫోటో డాక్టరుగారి ఇంటికి పోస్టులో వచ్చింది. సత్యవతి సంతోషంతో ఫ్రేం కట్టించి మాస్టరుగారి ఫోటోను పూజగదిలో ఉంచుకున్నారు. ఈ ఫోటో ఇప్పటికీ మా ఇంట్లె పూజగదిలో (వరంగల్లులో) వుంది.

మంగళగిరి దివ్య వైష్ణవ క్షేత్రంకదా! లక్ష్మీ నరసింహసన్నిధి. ప్రతి నెల ఏదో ఒక రోజున ఒక ప్రత్యేక ఉత్సవం - లేదా సేవలు కోవెలలో జరుగుతుండేవి. వాటిని చూచుటకు అందులో పాల్గొనుటకు చుట్టుప్రక్కల వారెందరో ఈ క్షేత్రానికి వస్తూ వుంటారు. ఈ క్రమంలో ప్రతి నెలా గుంటూరు నుంచి డాక్టరుగారి(సత్యవతి భర్త) మేనత్తలు వచ్చి డాక్టరుగారింట్లో కొన్నిరోజులు వుండిపోతుండేవారు. తన పసితనం నుంచి ఈ మేనత్తలే పెంచి పోషించినవారగుటవలన మేనత్తలంటే డాక్టరుగారికి అమిత గౌరవం. వారి ఆదేశాలు శిరోధార్యం. అందువా మేనత్త

**శేషమ్మగారు, పార్వతమ్మగార్ల వాక్కంటే చలపతిరావుకు బ్రహ్మవాక్కుతో సమానం. మంగళగిరికి వాళ్ళిరువురు వచ్చినప్పుడల్లా సత్యవతిగారు ప్రక్కింటి హనుమాయమ్మగారి దగ్గరకు వెళ్ళడము అక్కడ చాలాసేపు ఉండి రావడం, ప్రార్ధన అంటూ ఏవో ఇంగ్లీషు పదాలు పల్లించడం, ఇవన్నీ వాళ్ళకు ఏమాత్రం ఇష్టం లేక పోయింది. ఎలాగైనా సత్యవతిని ఆ హనుమాయమ్మ దగ్గరకు వెళ్ళకుండా చేయాలనుకున్నారు. మేనల్లుడు చలపతిరావుతో ఉన్నవి-లేనివి కల్పించి కొన్ని సత్యవతిపై చెప్తూవుండేవారు. మేనత్తలంటే గౌరవ మర్యాదలున్న చలపతిరావు వాళ్ళు చెప్పిన మాటలు విని, భార్యను బాధించేవాడు. ఇది రాను రాను సత్యవతిని శరీరకముగా హింసించే వరకు వెళ్ళింది. మేనత్తలు వచ్చారంటే ఆ ఇంట్లో గొడవలు తారాస్థాయిలో జరిగేవి. సత్యవతిని, పరిస్థితిని గమనించిన ఆంజనేయులు గారు, హనుమాయమ్మగార్లు ఓపిక పట్టి వుండు. అన్నీ మంచే జరుగుతాయి. మాస్టరుగారు ఏది ఎప్పుడు ఎలా పరిష్కరించాలో అప్పుడు తప్పక పరిష్కరిస్తారు. మంచి త్వరలోనే జరుగుతుందని వూరడిస్తూ వుండేవారు.**

**ఇది ఇట్లా ఉండగా మంగళగిరికి కొత్తగా** M.B.B.S. డాక్టరు వచ్చి ప్రాక్టీసు పెట్టాడు. అతను మిలటరీలో డాక్టరుగా పని చేసి రిటైరై వచ్చాడు. అతని కులస్థులు మంగళగిరిలో ఎక్కువగా వున్నారు. చలపతిరావుగారి వద్దకు వచ్చేది ఎక్కువ భాగం ఆ కులస్తులే. మిలటరీ డాక్టరు రాకతో చలపతిరావుప్రాక్టీసు క్రమేణా క్షీణించ సాగింది. రాబడి సన్నగిల్లింది. ఎడాది ఏడాది సత్యవతికి కాన్పులు. ఇంటి కర్చు పెరగడం. ఆదాయం క్షీణించడం ఇంట్లో గొడవలు. చలపతిరావు ప్రేయరుకు కూర్చోవడం ఇంచు మించు మానేసినట్లే. సత్యవతి మాత్రం రెట్టింపు ఉత్సాహంతో ప్రేయరు చేస్తుండేది.

డాక్టరుగారు కూడా సత్యవతిని దూషించడం - బాధించడం నిత్య కృత్యమైంది. ఇలా వుంటుండగా కన్యకా పరమేశ్వరి సత్రంవాళ్ళు హాస్పిటలు అద్దె చాలా నెలలు బకాయి పడినందున రామమందిరం



నుంచి హాస్పిటలు ఖాళి చేయమని తాఖీదు లివ్వడం బకాయి పడిన అద్దెకు నోటు వ్రాయించుకొని కోర్టుకు వెళ్ళడం లాంటివన్నీ ఒక్కసారిగా జరుగసాగాయి. వీటన్నిటిని మించి పూట గడవటం కూడా కష్టంగా ఉండటం వలన అటు తిరిగి ఇటుతిరిగి ఈ మాస్టరు యోగాభ్యాసం వలనే ఇవన్నీ వస్తున్నాయి, అనే మాట చలపతిరావుగారి బంధువర్గం నుంచి మొదలై సత్యవతిగారి పుట్టింటివాళ్ళ దాకా వెళ్ళి చివరకు సత్యవతిని కూడా ఆలోచింపజేసేదాకా వచ్చింది. కొన్ని రోజులు తనలో తాను మదనపడి ఒక రోజున హనుమాయమ్మగారి దగ్గరకు వెళ్ళి తన బాధంతా చెప్పుకొంది. నా పదహారోయేట ఈ యోగంలో మీ ద్వారా చేరాను. నాటినుంచి దృఢ విశ్వాసంతో ఎన్ని ఆటు పోటులు ఎదురయినా ఎదిరించి తట్టుకొని నెట్టుకు వస్తున్నాను. కానీ ఇప్పుడు నా సంగతెట్లా వున్నా పిల్లలకు తిండి పెట్టే స్థితే కరువైంది. ఈ యోగం చేయడం ఇందుకేనా . . . ? నేనిప్పుడు ఏంచేయాలి? చెప్పండి. మాస్టరుగార్ని కాదని నరసింహస్వామి గుడికి వెళ్ళిందే లేదు. మాస్టరుగారు మీతో మాట్లాడుతారు గదా! వారినే అడగండి. “యం.యన్ గార్ని అడుగుతారో ... సి.వి.వి. గార్ని అడుగుతారో అడగండి'' అంది సత్యవతి.

అంతా విన్న హనుమాయమ్మగారు తన స్నేహితురాలు, శిష్యురాలు అయిన సత్యవతి పై జాలి కలిగింది. సరే సత్యవతమ్మ! సాయంత్రం ప్రేయరు టైం కు రా! ప్రేయరులో యం.యన్ గారిని అడుగుదాం. ''వారే మార్గం చూపుతారు తప్పక'' అంది హనుమాయమ్మగారు.

సాయంత్రం ప్రార్ధనలో ఇద్దరూ కూర్చున్నారు. కొద్దిసేపు తరువాత హనుమాయమ్మగారు ట్రాన్సులోనికి వెళ్ళి పొయింది. ఆ తర్వాత కొద్దిసేపటికి ట్రాన్సు నుంచే హనుమాయమ్మగారు యం.యన్ గారు మాట్లాడుతున్నట్లే మొగ గొంతుతో మాట్లాడ సాగింది, ఈ క్రింది విధంగా

“ నేను అన్నీ చూస్తునే వున్నాను. మీ ఆయన్ని వరంగల్లు వెళ్ళి ప్రాక్టీసు పెట్టమను. అందరూ వృద్ధి లోనికి వస్తారు. అంతే కాదు అక్కడ నుంచి ఈ యోగం పలు దిక్కులకు నీ పిల్లవాని ద్వారా విస్తరించాలి.’’ మాట్లాడటం ఆగి పోయింది. ఆ తర్వాత కొద్దిసేపటికి ప్రాక్టీసు నుంచి పూర్తిగా లేచింది హనుమాయమ్మగారు. యం.యన్ గారు ఏం చెప్పారు? అడిగింది సత్యవతి. “వరంగల్లు వెళ్ళి అక్కడ వైద్యం చేయమన్నారు’’ అంది సత్యవతి. “మరి వెళ్ళండి. మీఆయనతో చెప్పి ఆయన్ని అక్కడకు తీసుకువెళ్ళు.’’

“ఆయన ఏమంటారో’’

“ముందు చెప్పి చూడు’’

హనుమాయమ్మగారి ద్వారా యం.యన్ గారు ట్రాన్సు నుంచి చెప్పిన అన్ని విషయములు ఆ మర్నాడు వీలు చూసుకొని తన భర్త చలపతిరావుగారితో చెప్పింది సత్యవతి.

వరంగల్లా! వరంగల్లు ఎక్కడుందనుకున్నావు?? అది నైజాంలో వుంది. అక్కడ అంతా తురకం మాట్లాడుతారు. ఆ తురకం మనకేం వచ్చు? ఇప్పుడు ఎక్కడికి పోయేది లేదు. చస్తే ఇక్కడే చద్దాం అంటూ బయటికి వెళ్ళిపోయాడు చలపతిరావు గారు.

ఆ సాయంత్రం తిరిగి హనుమాయమ్మగారి వద్దకు సత్యవతి వెళ్ళి ప్రొద్దున ఇంట్లో జరిగిందంతా ఆమెకు చెప్పింది సత్యవతి. సరే మళ్ళీ మాస్టరుగారిని అడుగుదాం అంది. ఇంతలో ఆరు గంటలు కావచ్చింది. మాస్టరుగార్లకు హారతిచ్చింది హనుమాయమ్మ. ఇద్దరు ప్రాక్టీనుకు కూర్చున్నారు. చలపతిరావుగారు అన్న మాటలు బహుశా హనుమాయమ్మ గారు ప్రాక్టీసులో మాస్టరుగారికి విన్నవించి వుండాలి. కొద్దిసేపు తర్వాత హనుమాయమ్మగారు ట్రాన్సునుండి మాట్లాడటం మొదలు పెట్టింది.

“మీ కుటుంబం అభివృద్ధిలోనికి రావాలంటే వెంటనే వరంగల్లు వెళ్ళండి. వెంట నేనుంటాను. అంతా మంచే జరుగుతుంది.’’ చెప్పడం పూర్తయింది.



తిరిగి తన భర్త తో మాస్టరుగారు చెప్పిన విషయాలు చెప్పింది సత్యవతి. ఈ తడవ ఎందుకో చలపతిరావుగారు సరే అన్నాడు. అనడమే కాదు గుంటూరులో వుంటున్న తన పెద్ద కుమారుని (ఈ వ్యాసరచయిత) మంగళగిరికి పిలిపించి హనుమాయమ్మగారి ద్వారా మాస్టరుగారు చెప్పిన విషయాలన్నీ అతనితో చెప్పాడు చలపతిరావు. అతను సరే! వీలు చూసుకొని ముందు ఒక సారి వరంగల్లు వెళ్ళి ఎట్లా వుంటుందో అక్కడి పరిస్థితులేంటో చూచివద్దాం అన్నాడు.

వారం తిరగకుండానే తండ్రి కుమారులిద్దరూ వరంగల్లు ప్రయాణమైనారు. విజయవాడ వెళ్ళి రాత్రి 8-30 గం॥ జనతా ఎక్స్ప్రెస్ లో వరంగల్లుకు ప్రయాణమైనారు. రాత్రి 2-30 గం॥ లకు వరంగల్లు రైలు స్టేషన్ లో దిగారు తండ్రి కొడుకులు. వరంగల్లు రైలు స్టేషన్ లో పెద్దగా ఎలక్ట్రికలు దీపాలు లేవు. స్టేషన్ బయట అంతా చీకటిగా వుంది. జనసంచారం కూడా స్టేషన్ లో పెద్దగా లేరు. టికెట్ బుకింగ్ ఆఫీసు వున్న రేకుల షెడ్ లోనే కొన్ని సిమెంట్ బల్లలు ఉన్నాయి. వాటిపై కొందరు పడుకొని ఉన్నారు. కొన్ని బెంచీలు ఖాళీగా వున్నాయి. తెల్లవారిందాకా ఇక్కడే పడుకొందాం. రేపు ప్రొద్దున లేచి ఎటు వెళ్ళాలో ఆలోచిద్దాం అని ఇద్దరూ చెరో బెంచీ పై పడుకున్నారు.

తెల్లవారింది, వరంగల్లు స్టేషన్ లోనే ఇద్దరూ కాలకృత్యాలు తీర్చుకొన్నారు. స్టేషన్ బయటకు వచ్చారు. ఎదురు గా వున్న అన్నపూర్ణ కేఫ్ లో ఇద్దరూ కాఫీ త్రాగారు. వరంగల్లు రిక్షాలు వింతగా కన్పించాయి. ఒక రిక్షా వాణ్ణి పిలిచి ఇక్కడ ఉద్యోగస్తులు - స్నేహ పాత్రులు వుండే ఏరియా ఎక్కడ అని అడిగారు. తండ్రి కుమారులను, వాళ్ళు మాట్లాడుతున్న భాష చూచి రిక్షా వాడు గుర్తు పట్టినట్లున్నాడు. మీది గుంటూరు ప్రాంతమా అన్నాడు. సమాధానం చెప్పే లోపే మళ్ళీచెప్పుకొచ్చాడు తాను, పోలీసు యాక్షన్ ముందు తెనాలి ప్రాంతంలో రిక్షా తొక్కేవాడిని. ఇక్కడికి ఏం పని మీద వచ్చారని అడిగాడు అతడు. ఈ ప్రాంతం ఎలా ఉంటుందో ఒకసారి చూద్దాం అని వచ్చాం. మమ్మల్ని ఎటుతీసుకుపోతావు? ఎంతివ్వమంటావు అన్నారు చలపతిరావు. బాబు మీరు అడిగిన వారు హనుమకొండలో

ఉంటారు. అక్కడే యించు మించు అన్ని సర్కారు ఆఫీసులు, మిషనరీ హాస్పిటలులు, బంగ్లాలు అన్ని హనుమకొండలో ఉన్నాయి.

అక్కడికి మమ్ము తీసుకెల్తావా? ఎంతివ్వాలి?

బస్సు కిరాయి ఇవ్వండి. దో సవారికి చారణా ఇవ్వండి.

రిక్షా ఎక్కారిద్దరు. రిక్షా చాలా ఎత్తు తక్కువగా ఉండటం, కూర్చునే సీటు కూడా లో లెవెలుండటం వలన తండ్రీకుమారులిద్దరూ రిక్షా లో క్రింద కూర్చునట్లు కూర్చున్నారు. కొద్దిసేపట్లో రిక్షా హనుమకొండ చౌరస్తాలో బోసుబొమ్మ దగ్గర ఆగింది. టైము ఉదయం ఆరు కావచ్చింది. రిక్షా డ్రైవరు క్రిందికి దిగి అయ్యా ఇదే హనుమకొండ చౌరస్తా. బస్టాండు. ఇక్కడ నుండి మీరు ఎక్కడికైనా పోవచ్చు అన్నాడు రిక్షా డ్రైవరు. రిక్షా నుండి కొడుకు ముందు దిగాడు. నెమ్మదిగా చలపతిరావుగారు దిగబోతుండగా ఒక ఆజానుబాహుడు ఎర్రని రంగువాడు, నిండు నామాలు ధరించినవాడు రిక్షా దగ్గరకు వచ్చి చలపతిరావుగారికి నమస్కరిస్తూ "నమస్కారం డాక్టరుగారు. ఎప్పుడు వచ్చారు? అంటూ ప్రశ్నించాడా వ్యక్తి ఎంతో పరిచయస్తుడు మాదిరి, ఊరు కాని ఊళ్లో అప్పుడే వచ్చి రిక్షా ఇంకా దిగి దిగనట్లున్న చలపతిరావును. ఈ వూళ్లో నాకు తెలియని ఈ పరిచయస్తు డెవరు? అని ఆలోచిస్తుండగానే ఆ అపరిచిత వ్యక్తి తిరిగి అన్నాడు మీరు డాక్టరుగారు గదండీ, మీది మంగళగిరి యేనా? బహుశా మీరు నన్ను మర్చిపోయినట్లున్నారు?

"తమరెవరో గుర్తు రాలేదు"

"నాపేరు వరదాచారి. మా అబ్బాయి పెళ్ళి మీ ఊరి గుళ్లో నే జరిగింది. మీ ఊరి లక్ష్మి మా కోడలే గదండీ! ఆ రోజు మిమ్మల్ని నా కుమారుని వియ్యంకుడు శ్రీనివాసాచారి పరిచయం చేసాడు. గుర్తుందా!

"అవునండి. క్షమించండి వెంటనే గుర్తురాలేదు."

ఆ తర్వాత తండ్రీ కుమారులిరువురిని వరదాచారి గారు తన ఇంటికి తీసుకుపోయాడు.

మిగతా ...... రాబోవు సంచికలో



# మార్చ్ 21- ఈక్వినాక్స్ డే -సమావేశ విశేషములు

మార్చ్ 21 న పిడుగురాళ్ళ యోగా స్కూలు లో ప్రతి సం॥ నిర్వహించు ఈక్వినాక్స్ సమావేశము ఈ సారి కూడా మార్చి 21 తేదీ ఉదయం 6 గం॥ జనరల్ ప్రాక్టీసు తో మొదలయినది. ఆ రోజు ఉదయం 7-30 గంటలనుండి మరునటి రోజు (22వ తేది) ఉదయం 7-30 గం॥ లవరకు జరిగినది. ఈ 24 గంటలలో నక్షత్ర రెగ్యులేషన్స్ మరియు లగ్న ఎడ్జస్టుమెంట్స్ వాటి వాటి మెరిడియన్ టైము లలో చేయుట జరిగినది. మొత్తము 108 మంది సాధకులు నిద్ర పోకుండా ప్రాసెస్ లకు హాజరు అయినారు.

ఈ కోర్సును మాస్టరుగారు 5-4-1919న చేయించినారు. అదే విధముగ ఈ సమావేశములో చేయుట జరిగినది. నక్షత్ర రెగ్యులేషన్సు తో పాటు లగ్న ఎడ్జస్టుమెంట్స్ ను కూడా కలిపి వాటి వాటి మెరిడియను టైము లను ముందుగా కాలిక్యులేట్ చేసుకొని చేయుట జరిగినది.

భూమి సూర్యుని చుట్టూ తిరుగట వలన 12 నెలలకు 12 రాశు లలోనికి సూర్య ప్రవేశము జరుగును. ప్రతి రాశి నుండి ఆ రాశి ప్రభావముతో ఆ రాశికి ఏర్పరచిన నియమ నిబంధల ప్రకారము భూమి మీద గల జీవరాశి ప్రాణ శక్తిని పొంది రాశి చక్రము విధించు కార్య నిర్వహణ ప్రకారము జీవి తన నిత్య కృత్యములను నిర్వహించును. ప్రతి లెవెలు నందు ఈ రాశి చక్ర, నక్షత్ర ప్రభావము పని చేసి తన క్రింది లెవెలును నడిపించును. ఈ విధానములో ప్రతి లెవెలు నందు గల నక్షత్ర, గ్రహ, రాశుల వత్తిడి వలన ఆ లెవెలు లోని ద్రవ్యరాశి వాటి ప్రభావమును పుణికి పుచ్చుకొని కుంచించుకొని డెన్స్ అయి తన క్రింది లెవెలుకు నెట్టుట జరుగును. ఈ క్రమములో ప్రతి లెవెలు నందు 25% డెన్సు అగుట 75% పలుచగా విశాల ఆవరణలో ఉండిపోవుట జరుగును. ఈ విధముగ రాశి చక్రములోని ప్రతి డిగ్రీ యందు పలుచగా ఉన్న ద్రవ్యరాశి ఉండిపోవును. ఈ విధముగ ఉండి పాయిన ద్రవ్యరాశిని తొలగించ వలయునన్న ఒక మార్గము కలదు. ఈ రాశి చక్రము లేక జీవియొక్క ఈథరిక్ బాడి వేగ వంతముగ తన చుట్టూ తాను తిరుగుట వలన ఆయా రాశి చక్ర కోణములలోని ద్రవ్యరాశి

ఆ ఆవరణ నుండి బయటకు నెట్టివేయుట జరుగును.

భూమి తన చుట్టూ తాను తిరుగు కాలము ఒక రోజు. భూమి మీద ఉన్న ఒక ప్రాంతము ఒకచుట్టూ తిరుగుటకు పట్టుకాలము 24 గంటలు. ఈ 24 గంటలలో భూమి మీది ఒక ప్రాంతము క్రమముగ ఒక రాశి నుండి ఇంకొక రాశికి జరుగుచూ ప్రతి రాశిని, ఆ రాశిలోని నక్షత్ర పాదములను టచ్ చేయుచూ ప్రయాణించును. ఒక రాశి నామమును ఆ రాశిలో మనము ఉన్నప్పుడు చేయుట వలన ఆ రాశిలోని ద్రవ్యరాశి మాస్టరుగారు వాటికి నిర్దేశించినట్లుగ అవి ప్రవర్తించును. అదే విధముగ నక్షత్ర నామ ప్రభావము కూడా పని చేయును.

ప్రతి సాధకుని ప్రతి లెవెలు లోని రాశి చక్రము తనలో గల ఘనీభవించని 75% ద్రవ్యరాశిని బయటకు నెట్టి వేయవలయునన్న ఎర్త్ యాక్సిస్ వేగమును పెంచుట, ఒక రోజులోని ప్రతి సెకను యాంగిల్ ఆర్క్ ని 100 సం॥ల ఆర్చిగా ప్రొలాంగ్ చేసి ఒక రోజులో సర్కిల్ చేసిన ఒక మహా యుగములో మనము తీసుకొనవలసిన అనుభవములను తొలగించు కొనవచ్చును.

| | | |
|---|---|---|
| కలి యుగము | 4,32,000 సం॥ | భూమిమీద ఒక పగలు |
| ద్వాపరయుగము | 8,64,000 సం॥ | 12గం॥ =12×60×60 సె॥ |
| త్రేతా యుగము | 12,96,000సం॥ | మానవ పగలు=43200సె॥ |
| కృత యుగము | 17,28,000 సం॥ | |
| బ్రహ్మపగలు | 4320,000 సం॥ | |

కోర్సు మొదలుకు ముందు ఎర్త్ యాక్సిల్ స్పీడు గురించి ఒక నామము, ప్రతి నక్షత్ర నామము నకు ఒక నిముషము సెకండ్స్ రెగ్యుయలేషన్ చేయుట జరిగినది.

ఈ విధముగ చేయుట వలన ఒక మంచి అనుభవమును సాధకులు పొందుట జరిగినది. తెల్ల వార్లు నిద్ర పోకుండగ ఈ సాధనా సమావేశములో పాల్గొనుట విరామ సమయములలో యోగ నామములలోని ఆంతర్యములను వివరించుట ఇతర యోగ విషయములను చర్చించుట వలన సాధకులకు తృప్తినిచ్చినది.



# ప్రత్యేక సాధన దినములు

పిడుగురాళ్ళ యోగాస్కూల్ లో మనయోగసాధనకు పాటించు

ప్రత్యేక సాధన దినములు

సూర్యోదయం సమయములో ఉన్న తిథులను ఆరోజు తిథిగా తీసుకొనుట జరిగినది. ఈ క్రింది రోజులలో ప్రత్యేకముగా అయా కోర్సులను చేయుదుము. ప్రతి రోజూ తిథి, వార, నక్షత్ర, రాశీ లకు సంబంధించిన నామములను చేయుట జరుగును.

03-5-2013 శుక్రవాకం ధనిష్ఠ నక్షత్ర నామము

09-5-2013 గురువారం అమావాశ్య - న్యూ మూన్ కోర్స్

11-5-2013 శనివారం కృత్తిక నక్షత్ర - అరుంధతి రెగ్యులేషన్స్

25-5-2013 శనివారం పౌర్ణమి - ఫుల్ మూన్ కోర్స్

మే-29,30,31 తేదీలలో మే-కాల్ కన్ఫరెన్స్ జరుగును.

31-5-2013 శుక్రవారం ధనిష్ఠ నక్షత్ర నామము

7-6-2013 శుక్రవారం కృత్తిక నక్షత్ర - అరుంధతి రెగ్యులేషన్స్

8-6-2013 శనివారం అమావాశ్య - న్యూ మూన్ కోర్స్

23-6-2013 అదివారం పౌర్ణమి - ఫుల్ మూన్ కోర్స్

27-6-2013 గురువారం ధనిష్ఠ నక్షత్ర నామము

4-7-2013 గురువారం కృత్తిక నక్షత్ర - అరుంధతి రెగ్యులేషన్

8-7-2013 సోమవారం అమావాశ్య - న్యూ మూన్ కోర్స్

22-7-2013 సోమవారం పౌర్ణమి - ఫుల్ మూన్ కోర్స్

31-7-2013 బుధవారం కృత్తిక నక్షత్ర - అరుంధతి రెగ్యులేషన్స్